పెన్ పవర్

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టీ. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక :297 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : తిరుపతి | సోమవారం 2 నవంబర్ 2026 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :297 PAGES :8 | EDITOR : G. A. RAO (ANAND GANTYADA) | PUBLISHED : TIRUPATI | MON 2 NOVEMBER 2026 | PRICE : 5/- RS


Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

రాప్తాడు ఘటన కేసు.. నిందితుడిపై పోలీసుల కాల్పులు

- రాప్తాడులో బాలికపై రంపంతో దాడి
- ఆత్మకూరు అడవుల్లో పట్టుకునేందుకు యత్నించగా రాళ్ల దాడి
- ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపినట్టు పోలీసుల వెల్లడి
- నిందితుడు హేమంత్ పరిస్థితి విషమం, ఆసుపత్రికి తరలింపు
- బెంగళూరులో చికిత్స పొందుతున్న బాధితురాలు గోపిక



- మిగతా 2లో



తమిళనాడు సీఎం విజయ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్

- ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న 'మురసు' తుఫాను
- విద్యుత్ వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతింటాయని అంచనా
- పునరుద్ధరణకు తమిళనాడు సాయం కోరిన చంద్రబాబు
- సిబ్బందిని, యంత్రాలను పంపుతామని హామీ ఇచ్చిన తమిళనాడు సీఎం
- ఇప్పటికే ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ విద్యుత్ సిబ్బంది
- కర్ణాటక సహకారం కూడా తీసుకోవాలని యోచిస్తున్న ఏపీ ప్రభుత్వం

పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్‌పై 'మురసు' తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందస్తు చర్యలను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా పొరుగు రాష్ట్రాల సహకారం కోరుతూ ఆయన ఆదివారం తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు ఫోన్ చేశారు.

- మిగతా 2లో

మున్సిపల్ పోలింగ్ చాలావరకు ప్రశాంతం..

నివేదికల తర్వాతే రీపోలింగ్‌పై నిర్ణయం: ఎస్ఈసీ పునేఠా

- రాష్ట్రంలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్
- ఎస్ఈసీ అనిల్ పునేఠా ప్రెస్ మీట్
- పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని ఘటనలు జరిగాయని వెల్లడి
- విజయవాడలో పోలింగ్ ఆలస్యం కావడంతో సమయం పొడిగింపు
- అధికారుల నుంచి నివేదికలు వస్తేనే చర్యలుంటాయని స్పష్టం చేసిన పునేఠా



పెన్ పవర్ డెస్క్: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ స్వల్ప ఘటనలు మినహా చాలావరకు ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ కుమార్ పునేఠా వెల్లడించారు. పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని హింసాత్మక ఘటనలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీల నుంచి నివేదికలు అందిన తర్వాత రీపోలింగ్‌పై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 48.03 శాతం పోలింగ్ నమోదైందని ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలింగ్ సరళిని వివరించారు.

- మిగతా 2లో



- పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో ఉద్రిక్తతలు
- ఓటు వేయనన్న జగన్
- తాను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందనుకుంటారని వెల్లడి
- రీపోలింగ్ జరిపితేనే ఓటు వేస్తానని స్పష్టీకరణ
- ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని వ్యాఖ్యలు

కడప జిల్లా పులివెందులలో ఆదివారం జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. వైసీపీ అధినేత జగన్ తన ఓటు హక్కును వినియోగించుకోకుండానే వెనుదిరిగారు. పులివెందులలో ఎన్నికల ప్రక్రియ అప్రజాస్వామికంగా మారిందని, అధికార టీడీపీ నేతలు యథేచ్ఛగా రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రీపోలింగ్ నిర్వహిస్తేనే తాను ఓటు వేస్తానని స్పష్టం చేశారు.పులివెందులలోని పోలింగ్ కేంద్రానికి వచ్చిన జగన్, అక్కడ నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను ఓటు వేయను. ఒకవేళ నేను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందని, అంతా సవ్యంగా ఉందని ప్రజలు అనుకుంటారు. కానీ ఇక్కడ ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది. పులివెందులలో ఎన్నికలు రద్దు చేసి, రీపోలింగ్ పెడితేనే వచ్చి ఓటేస్తాను. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలకు తెలియాలి. ఇవాళ ఓటు పోతుంది.. రేపు మీ ఆస్తులే పోతాయి. ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారులు చంద్రబాబు చేతిలో తోలుబొమ్మలు" అని ఆయన విమర్శించారు.

ప్రజాస్వామ్యంపై దాడి జరిగిందన్న జగన్

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని దాదాపు 80 పోలింగ్ బూత్‌లకు గాను, 70కి పైగా బూత్‌లలోకి తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ కార్యకర్తలు రానివ్వలేదని జగన్ ఆరోపించారు. తెల్లవారుజాము నుంచే టీడీపీ వర్గీయులు బూత్‌లను తమ ఆధీనంలోకి తీసుకున్నారని, ఓటర్లను అడ్డుకుని, ఓటరు స్లిప్పులు లాక్కున్నారని మండిపడ్డారు. కొన్నిచోట్ల ఓటర్లను వెనక్కి పంపి, వారి ఓటు ముందే పడిపోయిందని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తమ పార్టీ ఏజెంట్ సునందపై దాడి చేయడంతో ఆమె చేతికి గాయమైందని తెలిపారు.

ఈ దౌర్జన్యాలపై పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించిన తమ పార్టీ నేతలు, అభ్యర్థులపై లాఠీఛార్జ్ చేశారని జగన్ ఆరోపించారు. ఘటనలను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులపై కూడా దాడులు జరిగాయని విమర్శించారు.

ఆర్వో కార్యాలయం ఎదుట దీక్ష

పోలింగ్ కేంద్రం నుంచి నేరుగా రిటర్నింగ్ అధికారి (ఆర్వో) కార్యాలయానికి చేరుకున్న జగన్, తమ పార్టీకి చెందిన సుమారు 70 మంది పోలింగ్ ఏజెంట్లతో కలిసి అక్కడే బైఠాయించి నిరసన దీక్ష చేపట్టారు. జరిగిన అక్రమాలు, దౌర్జన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బూత్ కబ్జా, రిగ్గింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ ఆధారాలతో సహా ఆర్వోకు ఆయన లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

- మిగతా 2లో



మన వాయుసేనలో ఇవి ఉండాల్సిందే

ఐఏఎఫ్ నూతన ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

పెన్ పవర్ డెస్క్: భారత వాయుసేన యుద్ధ సామర్థ్యాన్ని పునరుద్ధరించడంలో భాగంగా, దేశీయంగా అభివృద్ధి చేసిన తేజస్ మార్క్-1A, ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ అయిన అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (AMCA)లకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వాయుసేన నూతన అధిపతి, ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్

- మిగతా 2లో



భూగర్భంలో దాక్కున్నా బయటకు లాగుతాం..

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు ఖర్గే హెచ్చరిక

- జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ఖర్గే డిమాండ్
- ఢిల్లీలో ఇండియా కూటమి 'ఢిల్లీ చలో' ర్యాలీ
- మోదీ, అమిత్ షాపై ఖర్గే ఆరోపణలు
- ఓట్ల చోరీతో ప్రభుత్వాలు ఏర్పడ్డాయని విమర్శ
- ఈడీ, సీబీఐలకు భయపడబోమని స్పష్టీకరణ

- మిగతా 2లో



గేట్లు మూసేయండి..

రాప్తాడు ఘటన నేపథ్యంలో నారా లోకేశ్ కీలక ఆదేశాలు


- బెంగళూరు ఆసుపత్రిలో రాప్తాడు బాధితురాలిని పరామర్శించిన మంత్రి లోకేశ్
- విద్యార్థుల భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టీకరణ
- పాఠశాలల్లో మొదటి పీరియడ్ తర్వాత గేట్లు మూసివేయాలని నిర్ణయం
- బాలికను సొంత కూతురిలా చూసుకుంటామని కుటుంబానికి భరోసా
- నిందితుడిపై కఠిన చర్యలు తప్పవని, ఉపేక్షించేది లేదని వెల్లడి

- మిగతా 2లో

దూసుకొస్తున్న 'మురసు' తుపాను..

ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం!

- బంగాళాఖాతంలో బలపడిన 'మురసు' తుపాను
- తీవ్ర తుపానుగా మారి ఏపీ తీరం వైపు వేగంగా పయనం
- నవంబర్ 2న అర్ధరాత్రి నెల్లూరు-నర్సాపురం మధ్య తీరం దాటే అవకాశం
- కోస్తాంధ్ర, తెలంగాణ, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్ష సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని భారత వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుపాను వేగంగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ప్రస్తుతం నైరుతి, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ తుపాను,

- మిగతా 2లో

ఈసారి మాపై దాడి చేస్తే, ప్రపంచంలో ఎక్కడైనా ప్రతిదాడి చేస్తాం

మొజ్తబా ఖమేనీ తీవ్ర హెచ్చరిక

- అమెరికా, ఇజ్రాయెల్ దాడులపై ఇరాన్ స్పందన
- భౌగోళిక పరిమితులు లేకుండా బదులిస్తామన్న సుప్రీం లీడర్ ఖొమైనీ
- సర్వసన్నద్ధంగా ఉండాలని సైనిక దళాలకు ఆదేశాలు

- మిగతా 2లో



బెల్ట్ షాపులను అరికట్టలేకుంటే వెళ్లిపో..

ఎస్సైకి రాజగోపాల్ రెడ్డి వార్నింగ్..!



పెన్ పవర్ , హైదరాబాద్: మునుగోడు నియోజకవర్గ పరిధిలో బెల్ట్ షాపులను అరికట్టడంలో పోలీసులు విఫలమయ్యారని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం (నవంబర్ 1)

- మిగతా 2లో



'జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ'..

ఢిల్లీ సభలో రాహుల్ గాంధీ హెచ్చరిక!

- జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి జైలుకు పంపిస్తామన్న రాహుల్
- 'ఆయన తర్వాత మీ వంతే' అంటూ ప్రధానికి హెచ్చరిక
- 2024 ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణ
- 15 శాతం ఓటర్ల పేర్లు తొలగించారని వ్యాఖ్య
- దేశ సంపద కొంత మంది చేతుల్లోనే ఉందని విమర్శ

- మిగతా 2లో



భూగర్భంలో దాక్కున్నా బయటకు లాగుతాం..

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన భూగర్భంలో దాక్కున్నా బయటకు తీసుకొస్తామని వ్యాఖ్యానించారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన 'ఢిల్లీ చలో' ర్యాలీలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు.
ఈ సభ చరిత్రాత్మకమని అభివర్ణించిన ఖర్గే.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఆరోపణలు గుప్పించారు. యువత, మహిళలు, మైనారిటీల ఓటు హక్కులను హరించేందుకు వారు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడేందుకు ప్రధాని, హోంమంత్రి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు, పోలీసులకు తాము భయపడబోమని చెప్పారు. ఈడీ, సీబీఐ వంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను అణచివేయలేరని అన్నారు.మహారాష్ట్ర, బిహార్, ఉత్తరప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఓట్ల చోరీతోనే అధికారంలోకి వచ్చాయని ఖర్గే ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే మోదీని అధికారంలో నుంచి తొలగించాలని పిలుపునిచ్చారు. 'మోదీని తొలగించండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అని నినదించారు.మరోవైపు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కూడా ఈ ర్యాలీపై స్పందించారు. ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన ఆందోళన కాదని, ప్రజల రాజ్యాంగ హక్కులను కాపాడేందుకేనని చెప్పారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించడం ఆమోదయోగ్యం కాదని ఆయన విమర్శించారు. ఎన్నికల జాబితా పూర్తిగా పారదర్శకంగా ఉండాలని డిమాండ్ చేశారు.

బెల్ట్ షాపులను అరికట్టలేకుంటే వెళ్లిపో..
ఎస్సైకి రాజగోపాల్ రెడ్డి వార్నింగ్..!

- మొదటి పేజి తరువాయి
మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూర్ మండల ఎస్సై శివకుమార్?కు రాజగోపాల్ రెడ్డి ఫోన్ చేశారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ పరిధిలో అక్రమ బెల్ట్ షాపులను అరికట్టడంలో పోలీసులు విఫలమయ్యారని రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. గ్రామాల్లో విచ్చలవిడిగా వెలుస్తున్న బెల్ట్ షాపుల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలగడమే కాకుండా, ఎన్నో పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ బెల్ట్ షాపులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎస్సైని ప్రశ్నించారు. చండూర్ మండల పరిధిలో బెల్ట్ షాపులను వెంటనే అరికట్టాలని సూచించారు. లేదంటే ఇక్కడ విధులు నిర్వహించడానికి వీల్లేదని హూకుం జారీ చేశారు. వారం రోజుల్లోగా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని 19 గ్రామ పంచాయతీలలో ఎక్కడెక్కడ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారో పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

మన వాయుసేనలో ఇవి ఉండాల్సిందే

- మొదటి పేజి తరువాయి
దీక్షిత్ స్పష్టం చేశారు. అక్టోబర్ 31న వాయుసేన 29వ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన, నవంబర్ 1న న్యూఢిల్లీలో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం తొలిసారిగా మీడియాతో మాట్లాడారు.
వాయుసేనలో తగ్గిపోతున్న ఫైటర్ స్క్వాడ్రన్ల సంఖ్యను తిరిగి బలోపేతం చేయడమే తన ప్రప్రథమ కర్తవ్యమని దీక్షిత్ తెలిపారు. మంజూరైన 42 స్క్వాడ్రన్లకు గాను, ప్రస్తుతం 30 కన్నా తక్కువ స్క్వాడ్రన్లే ఉన్నాయని గుర్తుచేశారు. "మేము భారతీయ ఆయుధాలు, భారతీయ పరిజ్ఞానం అండతోనే యుద్ధం చేస్తాం. మా కార్యాచరణ అవసరాలకు తగిన సంఖ్యలో వాటిని సమకూర్చుకుంటాం. పోరాడి గెలవడం మా బాధ్యత. అంతకంటే ముఖ్యంగా, విశ్వసనీయమైన వైమానిక శక్తితో యుద్ధాన్ని నివారించడం మా లక్ష్యం" అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా తన దార్శనికతను 'వాౌఖ' (వాయు) అనే పేరుతో ఆయన వివరించారు. ఇందులో ఎ (విజిలెన్స్-అప్రమత్తత), వా (ఆత్మనిర్భరత-స్వయం సమృద్ధి), ˉ (యుక్తి-సృజనాత్మకత), ఖ (యూనిటీ-ఆర్మీ, నేవీలతో సమన్వయం) ఉన్నాయని తెలిపారు.

వివిధ ప్రాజెక్టుల పురోగతి
రాజూూ మార్క్-1ూూ: వాయుసేన తక్షణ ప్రాధాన్యత ఇదే. పదవీ విరమణ చేసిన మిగ్-21ల స్థానంలోకి రానున్న ఈ విమానాలు, కొన్ని జాప్యాల తర్వాత 2026 చివరి నాటికి సేవల్లోకి చేరనున్నాయి. సుమారు రూ.1.1 లక్షల కోట్ల విలువైన రెండు ఒప్పందాల కింద నాూూ నుంచి 180 విమానాలను ూూఖీ ఆర్డర్ చేసింది.రాజూూ మార్క్-2: ఈ విమాన భాగాల ?డింపు పూర్తయింది. మార్చి 2027లో తొలి గ్రౌండ్ రన్, ఆ తర్వాత అదే ఏడాది తొలి ప్రయోగాత్మక ప్రదర్శన లక్ష్యంగా పెట్టుకున్నారు. మిరాజ్ 2000, మిగ్-29, జాగ్వార్ విమానాల స్థానాన్ని ఇది భర్తీ చేస్తుంది.ూవీజూూ: చైనా వద్ద జే-20, జే-35 స్టెల్త్ ఫైటర్లు ఉన్న నేపథ్యంలో, ఈ ఐదో తరం స్టెల్త్ ఫైటర్ ప్రాజెక్టును వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని దీక్షిత్ నొక్కి చెప్పారు.

మున్సిపల్ పోలింగ్ చాలావరకు ప్రశాంతం..

- మొదటి పేజి తరువాయి
పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించామని, ఉదయం నుంచి శ్రీకాకుళం, పల్నాడు, కడప సహా పలు జిల్లాల నుంచి వివిధ పార్టీల ప్రతినిధులు వచ్చి ఫిర్యాదులు అందజేశారని పునేఠా తెలిపారు. "ఉదయం 13,500 కెమెరాల ద్వారా వెబ్ కాస్టింగ్ పర్యవేక్షించాం. ప్రత్యేకించి పల్నాడు, అనంతపురం జిల్లాల్లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని ఫిర్యాదులు అందాయి. లా అండ్ ఆర్డర్‌కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని మూడు రోజుల క్రితమే కలెక్టర్లు, ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ప్రశాంత వాతావరణం ఉంటేనే ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకుంటారు" అని ఆయన అన్నారు.మీడియా సమావేశానికి ముందు తాను నంద్యాల, కడప, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించినట్లు చెప్పారు. చాలా జిల్లాల్లో ఎలాంటి హింస జరగలేదని కలెక్టర్లు నివేదించినట్లు తెలిపారు.విజయవాడలోని 55వ వార్డులో సాంకేతిక కారణాల వల్ల పోలింగ్ రెండున్నర గంటలు ఆలస్యంగా ప్రారంభమైందని, దీంతో జిల్లా కలెక్టర్ అభ్యర్థన మేరకు అక్కడ పోలింగ్ సమయాన్ని సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు పొడిగించినట్లు పునేఠా వెల్లడించారు. ఓటర్లకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్‌కు ఉన్న అధికారాలను ఉపయోగించి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.పల్నాడు, అనంతపురం జిల్లాల్లో జరిగిన ఘటనలపై పోలింగ్ సిబ్బంది సాయంత్రం రిసెప్షన్ సెంటర్లకు చేరుకున్నాక, ప్రిసైడింగ్ అధికారుల (పీవో) నుంచి లిఖితపూర్వక నివేదికలు తీసుకుంటామని ఎస్ఈసీ స్పష్టం చేశారు. 'నివేదికలు, వెబ్ కాస్టింగ్ ఫుటేజీని పరిశీలించి, ఫిర్యాదుల్లో వాస్తవం ఉందని తేలితే తక్షణమే రీపోలింగ్‌పై ఆదేశాలు జారీ చేస్తాం. రేపు రీపోలింగ్ నిర్వహించి, ఎల్లుండి కౌంటింగ్ చేపట్టాల్సి ఉన్నందున ఈరోజే నిర్ణయం ఉంటుంది. కేవలం ఆరోపణలు, ఫిర్యాదుల ఆధారంగా ఆదేశాలివ్వలేను. నేను ఇచ్చే ప్రతి ఉత్తర్వు న్యాయసమీక్షకు లోబడి ఉంటుంది. కలెక్టర్, ఎస్పీ నుంచి ఆధారం వస్తే వెంటనే చర్యలు తీసుకుంటాను," అని పునేఠా వివరించారు.గతంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న అన్నమయ్య జిల్లాలో ఈసారి పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, మదనపల్లెలో కేవలం మూడు చిన్న ఫిర్యాదులు మాత్రమే వచ్చాయని కలెక్టర్ తెలిపినట్లు చెప్పారు. పులివెందులలో జరిగిన ఒక ఘటనపై నివేదిక అందాల్సి ఉందన్నారు. 70 చోట్ల వైసీపీ ఏజెంట్లు లేరన్న ఫిర్యాదుపై వెంటనే స్పందించి, వారికి పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని ఎస్పీని ఆదేశించినట్లు తెలిపారు.

రాప్తాడు ఘటన కేసు.. నిందితుడిపై పోలీసుల కాల్పులు

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాప్తాడు పాఠశాల విద్యార్థినిపై దాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పరారీలో ఉన్న నిందితుడు హేమంత్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆత్మకూరు సమీపంలోని అటవీ ప్రాంతంలో నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా, అతను పోలీసులపై రాళ్లతో దాడికి యత్నించాడు. దీంతో ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపినట్టు తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన హేమంత్‌ను అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

వివరాల్లోకి వెళితే...
రాప్తాడు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థినిపై ఆమె బంధువైన హేమంత్ దారుణంగా దాడి చేసిన విషయం తెలిసిందే. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తరగతి గదిలోకి ఎలక్ట్రిక్ రంపంతో (చైన్‌సా) ప్రవేశించిన హేమంత్.. బాలిక తల, ముఖం, వీపు భాగాలపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థిని కాళ్లకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం నిందితుడు రంపాన్ని అక్కడే వదిలేసి పరారయ్యాడు. తీవ్ర గాయాలపాలైన బాలికను తొలుత అనంతపురం ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆమె ప్రస్తుతం మణిపాల్ ఆసుపత్రిలోని పీఐసీయూలో చికిత్స పొందుతోంది.ఈ కేసును సవాలుగా స్వీకరించిన పోలీసులు, నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. హేమంత్ ఆత్మకూరు సమీపంలోని అడవుల్లో దాక్కున్నట్టు సమాచారం అందడంతో, ప్రత్యేక బృందాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. లొంగిపోవాలని పోలీసులు సూచించినప్పటికీ, హేమంత్ వారిపైకి రాళ్లు విసురుతూ తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో కొందరు సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు. సుమారు ఆరు రౌండ్ల కాల్పులు జరిపినట్టు సమాచారం.బుల్లెట్ గాయాలతో కుప్పకూలిన హేమంత్‌ను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకుని చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

దూసుకొస్తున్న 'మురసు' తుపాను..

- మొదటి పేజి తరువాయి
రానున్న 24 గంటల్లో తీవ్ర తుపానుగా మారనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. నవంబర్ 2వ తేదీ రాత్రి సమయంలో దక్షిణ కోస్తాంధ్రలోని నెల్లూరు, నర్సాపురం మధ్య, ఒంగోలుకు సమీపంలో ఇది తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, కొన్ని సందర్భాల్లో గాలి వేగం గంటకు 120 కిలోమీటర్లకు చేరుకోవచ్చని తెలిపింది.భారత వాతావరణ శాఖ ఆదివారం సాయంత్రం విడుదల చేసిన బులెటిన్ ప్రకారం, 'మురసు' తుపాను గత ఆరు గంటల్లో గంటకు 25 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా పయనించింది. ప్రస్తుతం ఇది చెన్నైకి ఆగ్నేయంగా 420 కిలోమీటర్లు, నెల్లూరుకు ఆగ్నేయంగా 490 కిలోమీటర్లు, మచిలీపట్నానికి ఆగ్నేయంగా 500 కిలోమీటర్లు, కావలికి తూర్పు ఆగ్నేయంగా 510 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం రాత్రి నాటికి ఇది మరింత బలపడి తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఆ తర్వాత వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 2న సాయంత్రం లేదా రాత్రి వేళకు ఆంధ్రప్రదేశ్ తీరాన్ని సమీపిస్తుంది.

తీర ప్రాంత జిల్లాలపై తీవ్ర ప్రభావం
తుఫాను తీరం దాటే సమయంలో దాని ప్రభావం దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలపై తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. సముద్రపు అలలు సాధారణం కంటే 1 నుంచి 1.5 మీటర్ల ఎత్తు వరకు ఎగసిపడే అవకాశం (స్టార్మ్ సర్జ్) ఉందని, దీనివల్ల తీర ప్రాంతాలు జలమయం కావచ్చని అప్రమత్తం చేసింది. ఈ నాలుగు జిల్లాల్లో సముద్రపు పోటు ప్రభావం గరిష్ఠంగా ఉంటుందని ప్రత్యేకంగా పేర్కొంది. తుపాను ప్రభావంతో కోస్తాంధ్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు, మత్స్యకారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

తుపాను గమనం, బలహీనత
నవంబర్ 2న రాత్రి తీరం దాటిన తర్వాత 'మురసు' తుపాను క్రమంగా బలహీనపడుతుంది. భూభాగంపైకి ప్రవేశించాక, నవంబర్ 3వ తేదీ ఉదయానికి తీవ్ర తుపాను నుంచి సాధారణ తుపానుగా మారుతుంది. ఆ తర్వాత మరింత బలహీనపడి వాయుగుండంగా, ఆపై అల్పపీడనంగా మారుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఇన్ శాట్ 3డీఎస్ ఉపగ్రహ చిత్రాల ప్రకారం, తుపాను కేంద్రం వద్ద దట్టమైన మేఘాలు కేంద్రీకృతమై ఉన్నాయని, ఇది దాని తీవ్రతకు నిదర్శనమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంత జిల్లాల అధికారులను సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రజలు అనవసర ప్రయాణాలు మానుకోవాలని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని సూచించింది.

మురసు' తుపాను ప్రభావంతో ఏపీతో పాటు పలు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు
కోస్తాంధ్ర: నవంబర్ 1న అక్కడక్కడా భారీ వర్షాలు, నవంబర్ 2, 3 తేదీల్లో చాలా ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, కొన్నిచోట్ల కుండపోత (అత్యంత భారీ) వర్షాలు పడతాయి. నవంబర్ 4న కూడా అక్కడక్కడా భారీ వర్షాలు కొనసాగుతాయి.
రాయలసీమ: నవంబర్ 2, 3 తేదీల్లో చాలా చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.
తెలంగాణ: నవంబర్ 2 నుంచి 4 వరకు చాలా ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, నవంబర్ 3న కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.
తమిళనాడు, దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్: ఈ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కూడా నవంబర్ 2 నుంచి 4 మధ్య భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు ఉన్నాయి.

గాలులు, సముద్రపు అలల ఉధృతి
తుపాను తీరానికి సమీపిస్తున్న కొద్దీ గాలుల తీవ్రత, సముద్రపు అలల ఉధృతి గణనీయంగా పెరుగుతుంది. కోస్తాంధ్ర తీరం వెంబడి నవంబర్ 1 సాయంత్రం నుంచి గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు ప్రారంభమై, నవంబర్ 2 అర్ధరాత్రి నాటికి గంటకు 100-120 కిలోమీటర్ల స్థాయికి చేరుకుంటాయి. సముద్రం అత్యంత కల్లోలంగా, అలలు 9 నుంచి 14 మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడే ప్రమాదం ఉంది. తుపాను తీరం దాటే సమయంలో సముద్రపు అలల ఉప్పెన (స్టార్మ్ సర్జ్) కారణంగా తీరప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలు సుమారు 1 మీటరు మేర ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా బాపట్ల, కృష్ణా, ప్రకాశం జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉంటుందని హెచ్చరించారు.

అధికారుల హెచ్చరికలు, సూచనలు
తుపాను కారణంగా భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పూరిళ్లు, కచ్చా ఇళ్లకు తీవ్ర నష్టం, విద్యుత్, కమ్యూనికేషన్ స్తంభాలు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం, రహదారులు, రైల్వే ట్రాక్‌లు దెబ్బతినడం వంటివి జరగవచ్చని అంచనా వేసింది. అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు, వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.

ఈ నేపథ్యంలో అధికారులు పలు సూచనలు జారీ చేశారు:
మత్స్యకారులు నవంబర్ 4 వరకు బంగాళాఖాతంలో వేటకు వెళ్లడం పూర్తిగా నిలిపివేయాలి.
తీరప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు, గుడిసెవాసులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి.
తుపాను సమయంలో ప్రజలు ఇళ్లలోనే ఉండాలి. బలహీనమైన కట్టడాలలో ఆశ్రయం పొందవద్దు.
రైలు, రోడ్డు ప్రయాణాలను అవసరమైతే తప్ప వాయిదా వేసుకోవాలి.
అధికారులు జారీ చేసే ట్రాఫిక్ సూచనలను తప్పనిసరిగా పాటించాలి.
షిప్పింగ్, పోర్ట్ కార్యకలాపాలను నిలిపివేయాలని, ఆఫ్‌షోర్ ఆపరేషన్లను తాత్కాలికంగా ఆపాలని సూచించారు.
మొత్తం మీద, 'మురసు' తుపాను ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర ముప్పుగా పరిణమిస్తున్నందున, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ సూచనలను పాటిస్తూ, సురక్షితంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈసారి మాపై దాడి చేస్తే, ప్రపంచంలో ఎక్కడైనా ప్రతిదాడి చేస్తాం

అంతర్జాతీయ ఉద్రిక్తతల నడుమ ఇరాన్ సంచలన హెచ్చరికలు జారీ చేసింది. తమ దేశంపై అమెరికా లేదా ఇజ్రాయెల్ మళ్లీ దాడికి పాల్పడితే, ఎలాంటి భౌగోళిక పరిమితులు లేకుండా తక్షణమే, శక్తిమంతంగా బదులిస్తామని స్పష్టం చేసింది. ప్రపంచంలో ఎక్కడైనా దాడి చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు సర్వసన్నద్ధంగా ఉండాలని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ దేశ సాయుధ దళాలను ఆదేశించారు.ప్రస్తుత వివాదం మొదలైన తర్వాత తొలిసారిగా దేశంలోని ముగ్గురు ఉన్నత సైనిక కమాండర్లతో మొజ్తబా ఖమేనీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. "శత్రువులు మళ్లీ సైనిక లేదా ఉగ్రవాద దాడులకు దిగితే, ఆ ఘర్షణలు ఎప్పుడు, ఎలాంటి పరిస్థితుల్లో ముగుస్తాయో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ సైన్యం, ఇరాన్ ప్రజలే నిర్ణయిస్తారు" అని మొజ్తబా స్పష్టం చేసినట్లు ఆయన కార్యాలయం వెల్లడించింది. "శత్రు దేశాల భౌతిక, అభౌతిక ఆస్తులన్నింటినీ లక్ష్యం చేసుకునేలా టార్గెట్ డేటాబేస్‌ను నవీకరించాలని సూచించారు.ఈ సమావేశంలో సైనిక కమాండర్లు కూడా తమ సంసిద్ధతను ఖమేనీకి వివరించారు. పర్షియన్ గల్ఫ్ తీరం, హర్మూజ్ జలసంధి, ఒమన్ గల్ఫ్ సహా దేశ సరిహద్దుల వద్ద గరిష్ఠ స్థాయిలో అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు. ఆయుధాలు, నిఘా పరికరాలు, మందుగుండు సామగ్రి ఉత్పత్తిని గణనీయంగా పెంచినట్లు నివేదించారు. సైనిక నిఘాను బలోపేతం చేయడం, స్వదేశీ రక్షణ సామర్థ్యాలను విస్తరించడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.మరోవైపు, ఇరాన్ ఉన్నత భద్రతా అధికారి మొహసెన్ రెజాయ్ మాట్లాడుతూ.. తమపై దాడి జరిగితే విధ్వంసకరంగా దెబ్బతీస్తామని, కొత్త ఆయుధాలను ఉపయోగిస్తామని హెచ్చరించారు. అయితే, అమెరికా తమ ఏడు షరతులకు అంగీకరిస్తే దౌత్యానికి ఇంకా అవకాశం ఉందని తెలిపారు. ఆంక్షల ఎత్తివేత, అమెరికా సైనిక ఉనికిని తగ్గించడం, స్తంభింపజేసిన ఆస్తుల విడుదల, చమురు మినహాయింపుల పునరుద్ధరణ వంటివి ఈ షరతులలో ఉన్నాయి.
ఈ హెచ్చరికల నేపథ్యంలోనే తెరవెనుక దౌత్యపరమైన చర్చలు కూడా కొనసాగుతున్నాయి. అయితే చర్చలు బాగానే సాగుతున్నప్పటికీ, ఇరాన్ "అంత నమ్మదగినది కాదు" అని, అవసరమైతే వారి అణు కేంద్రాలపై దాడి చేసే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించడం ఉద్రిక్తతలను మరింత పెంచుతోంది.

గేట్లు మూసేయండి..

రాష్ట్రంలోని పాఠశాలల్లో విద్యార్థుల భద్రతను పటిష్ఠం చేసే దిశగా ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి పాఠశాలలో మొదటి పీరియడ్ ప్రారంభమైన వెంటనే తప్పనిసరిగా గేట్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఓ పాఠశాలలోకి చొరబడిన యువకుడు పదో తరగతి విద్యార్థినిపై దాడి చేసిన దారుణ ఘటన నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఈ పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల రక్షణకే తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.ఆదివారం మధ్యాహ్నం బెంగళూరులోని ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో ఉన్న మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని మంత్రి లోకేశ్ పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దాదాపు 12 గంటల పాటు శ్రమించి సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. బాధిత బాలికను తన సొంత కూతురిలా భావించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగానే కాకుండా, తాను వ్యక్తిగతంగా, స్థానిక శాసనసభ్యురాలిగా పరిటాల సునీత అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ అవసరం వచ్చినా సంప్రదించాలని సూచించారు.రాప్తాడు పాఠశాలలో భవిత సెంటర్ నిర్మాణ పనులు జరుగుతుండటంతో, నిందితుడు కార్మికుడి ముసుగులో లోపలికి ప్రవేశించి ఈ దారుణానికి పాల్పడ్డాడని మంత్రి తెలిపారు. ఈ దాడిని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందని, నిందితుడిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలపై దాడులకు పాల్పడే వారికి అదే చివరి రోజయ్యేలా కఠిన చర్యలు ఉంటాయని, ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. దాడి జరిగిన వెంటనే బాలికను ఆసుపత్రికి తరలించేందుకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడంలో తక్షణమే స్పందించిన పోలీసులను మంత్రి అభినందించారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, రాబోయే 48 గంటలు చాలా కీలకమని వైద్యులు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. బాలిక సంపూర్ణ ఆరోగ్యంతో సురక్షితంగా ఇంటికి తిరిగి రావాలని అందరూ ప్రార్థించాలని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు పరిటాల సునీత, బండారు శ్రావణి, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు ఉన్నారు.

పులివెందులలో ఓటు వేయకుండానే వెనుదిరిగిన జగన్..

- మొదటి పేజి తరువాయి
ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు. "ఈ ఎన్నికల నిర్వహణ తీరు చూస్తే వ్యవస్థలో సంస్కరణలు ఎంత అవసరమో అర్థమవుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎవరి చేతుల్లో ఉందో అందరికీ తెలుసు" అని వ్యాఖ్యానించారు. తాను ఒక్క పిలుపు ఇచ్చి ఉంటే ఎన్నికలు ఆగిపోయేవని, కానీ ప్రజాస్వామ్య నిబంధనలకు గౌరవం ఇచ్చి సంయమనం పాటించానని అన్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్క అధికారి భవిష్యత్తులో విచారణ ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి అక్రమాలే జరిగాయని వైసీపీ నేతలు ఆరోపించారు.

'జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ'..

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయనను పదవి నుంచి తొలగించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఆ తర్వాత తమ పోరాటం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన భారీ ర్యాలీలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు."జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీ వంతే మోదీజీ" అంటూ ప్రధానిని ఉద్దేశించి హెచ్చరించారు. జ్ఞానేశ్ కుమార్ లేకపోతే మోదీ ప్రధాని, అమిత్ షా హోంమంత్రి అయ్యేవారు కాదని వ్యాఖ్యానించారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేందుకు ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, చేర్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఈవీఎంల ద్వారా కూడా ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. మధ్యప్రదేశ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటకతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు.2024 ఎన్నికల తర్వాత దేశంలోని 15 శాతం మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని రాహుల్ పేర్కొన్నారు. ఆ ఎన్నికలు చట్టవిరుద్ధంగా జరిగాయని, ప్రజల తీర్పును దొంగిలించారని ఆరోపించారు. ఓటర్ల పేర్ల తొలగింపు దేశద్రోహంతో సమానమని, ఇది అత్యంత తీవ్రమైన కేసుల్లో ఒకటని అభివర్ణించారు. ఈ ఆరోపణలకు ఎన్నికల సంఘం వెల్లడించిన గణాంకాలే ఆధారమని చెప్పారు.దేశ సంపద కొంత మంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని రాహుల్ విమర్శించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు తగిన ప్రతిఫలం దక్కాలని, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు రావాలని అన్నారు. యువత, మహిళలు, కార్మికులు, రైతులకు హక్కులు దక్కడం లేదని ఆరోపించారు. దేశం ఇద్దరు ముగ్గురు సంపన్నుల సొత్తు కాదని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉండాలని స్పష్టం చేశారు.అందరూ స్వేచ్ఛగా జీవిస్తూ, తమ కష్టానికి తగిన ఫలితం పొందే భారతదేశం కావాలని ఆకాంక్షించారు. తనకు మతం కంటే ప్రతి భారతీయుడి గొంతుకే ముఖ్యమని చెప్పారు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌లపై తనకు వ్యక్తిగత ద్వేషం లేదని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై దాడులు చేయబోమని అన్నారు. ప్రేమ, అహింస మార్గంలోనే పోరాడతామని, అయితే రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి మాత్రం అనుమతించబోమని హెచ్చరించారు.ఈ ఆందోళన ఏ ఒక్క పార్టీ కోసం కాదని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసమని ఇండియా కూటమి నేతలు చెబుతున్నారు. మరోవైపు, ఎన్నికల సంఘం మాత్రం ఓటర్ల జాబితా సవరణలో అనర్హులు, మరణించినవారు, వేరే ప్రాంతాలకు వెళ్లిపోయినవారు, నకిలీ పేర్లను గుర్తించి తొలగిస్తున్నామని వివరిస్తోంది. సవరణలో గుర్తించిన 13.39 కోట్ల పేర్లన్నీ అర్హులైన ఓటర్ల తొలగింపుగా భావించరాదని స్పష్టం చేసింది. పేర్లు తొలగించిన, అర్హులైన ఓటర్లు నిబంధనల ప్రకారం మళ్లీ నమోదు చేసుకోవచ్చని తెలిపింది.

గ్రామాభివృద్ధే తన ధ్యేయం.

పెన్ పవర్ రొంపిచర్ల మండలం నవంబర్ 1

స్థానిక సంస్థల ఎన్నికలలో తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధేతన ధ్యేయంగా పని చేస్తానని రొంపిచెర్ల జెడ్పీటీసీగా గెలిపించాలని వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి కోటా సుష్మ అన్నారు. ఆమె ఆదివారం గ్రామ పెద్దమెల్లెల, బండకిందపల్లె, రొంపిచెర్ల, పెద్దగొట్టిగల్లు పంచాయతీలలో సూడిగాలి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. కష్టమైన సుఖమైన నీతోనే ఉంటానని తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రతి



కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఓటర్లు భయ పడకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, రెడ్డిశ్వర్ రెడ్డి, సలీంబాషా, కోటా వెంకటరమణ, మహబుబ్ బాషా,అల్లాబక్స్,సలీంబాషా, కోటా వెంకటరమణ, మహబుబ్ బాషా, అల్లాబక్స్, కమలాకర్ రెడ్డి, ఇర్షాద్, అక్బర్బాషా, హరికృష్ణా రెడ్డి, ప్రేమానందం, వెంకటరత్నం, మేకల హరినాథ రెడ్డి, నీరజాక్షుల నాయుడు, రవీంద్ర, యర్రంరెడ్డి, జనార్థన్ రెడ్డి, కేశవరెడ్డి, కృష్ణమహేష్, లోహిత్, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

అంతర్జాతీయ కరాటే పోటీల్లో శ్రీకాళహస్తి యువకుడి సత్తా

- గోల్డ్ మెడల్‌తో మెరిసిన బొద్దులూరు జ్యోతిశ్వర్.. అంతర్జాతీయ వేదికపై తెలుగు యువకుడి విజయకేతనం



శ్రీకాళహస్తి, పెన్ పవర్, నవంబర్ 01

శ్రీకాళహస్తికి చెందిన బొద్దులూరు జ్యోతిశ్వర్ అంతర్జాతీయ కరాటే పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. బెంగళూరులోని కోరమంగళ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన వరల్డ్ కరాటే ఛాంపియన్‌షిప్ అండర్-16 విభాగంలో పలు దేశాల క్రీడాకారులతో పోటీపడి ప్రథమ స్థానంలో నిలిచాడు.

బెంగళూరులోని స్వామినారాయణ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 11వ తరగతి చదువుతున్న జ్యోతిశ్వర్ తన చురుకుదనం, పట్టుదల, పోరాట పటిమతో ప్రత్యర్థులను అధిగమించి గోల్డ్ మెడల్



సాధించాడు. ఈ పోటీల్లో కజకిస్తాన్ రెండో స్థానం, రష్యా మూడో స్థానం సాధించాయి.

శ్రీకాళహస్తి యువకుడు అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. జ్యోతిశ్వర్ విజయంపై కరాటే మాస్టర్ సంపత్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాల అధ్యాపకులు సైతం అతని ప్రతిభను ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, శ్రీకాళహస్తికి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

రొంపిచెర్లలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్.



పెన్ పవర్ రొంపిచర్ల మండలం నవంబర్ 1

రొంపిచెర్ల: రొంపిచెర్ల ఎంపీడీవో కార్యలయంలో పోస్టల్ బ్యాలెట్ఓటింగ్ ఆదివారం ప్రశాంతంగా జరిగింది. సాయంత్రం ఐదు గంటలకు 75 మంది టీచర్లు, అంగన్వాడీ టీచర్లు, ఇతర ఉద్యోగుల ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎంపీడీవో మధుసూధన్ రెడ్డి ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మధుసూధన్ రెడ్డి, ఎంఈవో శ్రీనివాసులు, కార్యదర్శులు హరిబాబు, శివగణేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు ప్రారంభం

- మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు.. ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన





శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 01:

బ్రిక్స్ (బిరిక్స్) కూటమి పిలుపు మేరకు నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సుస్థిర జీవనశైలి వారోత్సవాలను ఆదివారం శ్రీకాళహస్తిలోని ఎస్.వి.ఏ. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా దేశాలతో ఏర్పడిన బ్రిక్స్ కూటమి ఆధ్వర్యంలో సుస్థిర జీవనశైలి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఇంధన ఆదా, విద్యుత్ పొదుపు, జల సంరక్షణ వంటి అంశాలపై వారం రోజులపాటు ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సుధీర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్, డాక్టర్ గంగారామ్ తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడులో టీడీపీ అభ్యర్థుల గెలుపునకు విస్తృత ప్రచారం

సైకిల్ గుర్తుకు ఓటేసి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి.. నెమళ్లూరు బుజ్జి

శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్, నవంబర్ 01:

తొట్టంబేడు మండలంలో జడ్పీటీసీ అభ్యర్థి రావిళ్ల మునిరాజా నాయుడు, కాసరం పిల్లమేడు పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థి మారెళ్ల స్వాతిని అఖండ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి కోరారు.



ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ఆదివారం రామభట్లపల్లి, గొట్టిపూడి, దయనేడు, కొండరాజులపల్లి తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, స్థానిక ఎన్నికల్లో టీడీపీబలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మండల అభివృద్ధికి మరింతతోడ్పాటు అందుతుందని తెలిపారు.

ఓటర్లు సైకిల్ గుర్తుపై ఓటు వేసిఅభ్యర్థులనుగెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రచారంలో టీడీపీ సీనియర్‌నాయకులు కొరుటూరు రామచంద్రయ్య, కన్నావరంహరిబాబు, మహిళా నాయకులు కృష్ణవేణి, సుమతమ్మ, కుమారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

గ్రద్దగుంటలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం..

- ఎంపీటీసీ అభ్యర్థి గండవరం రమేష్ రెడ్డి గెలుపు కోసం నేతల విస్తృత ప్రచారం

శ్రీకాళహస్తి,పెన్ పవర్, నవంబర్ 01:



సూళ్లూరుపేట నియోజకవర్గం తడ మండలం గ్రద్దగుంటలో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి గండవరం రమేష్ రెడ్డి తరపున ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాలగురవం బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలోశ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసిప్రచారంచేపట్టారు.

ఈ కార్యక్ర మంలోజిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ కరీముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, జిల్లా, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బందరు గడ్డపై జనసేన సందడి.. గోకవరంలో ప్రచార రథంతో హోరెత్తిన ఎన్నికల ప్రచారం

- శ్రీకాళహస్తి నుంచి బందరు వరకు జనసేన ఐక్యత చాటిన కొట్టే సాయి ప్రసాద్.. కూటమి అభ్యర్థి రామ సత్యవతికి మద్దతుగా ప్రచారం

శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 01:



బందరు మండలం గోకవరం సెగ్మెంట్‌లో కూటమి తరఫున జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సి. రామ సత్యవతి ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ప్రచార రథం కార్యక్రమంలో శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, జనసేన పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు కొట్టే సాయి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన జనసేన నాయకులు ఒకే వేదికపైకి వచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం పార్టీ శ్రేణుల్లో ఐక్యత, సమన్వయాన్ని చాటింది.

ప్రాంతాలు వేరైనా జనసేన కుటుంబం ఒక్కటేనని, ప్రజాసేవే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తున్నారని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది.

ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

బుచ్చిరెడ్డి పాలెం పెన్ పవర్ నవంబర్ 1.

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఆదివారం బుచ్చిరెడ్డిపాలెంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 64.14 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మున్సిపల్ పరిధిలో మొత్తం 55 బూతులు ఏర్పాటు చేయగా డిఎల్ఎన్ఆర్ జూనియర్ కాలేజీలో 14 బూతులను ఏర్పాటు చేశారు. మిగిలిన బూతులను ఆయా వార్డుల పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేశారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే

డి ఎల్ ఎన్ ఆర్ జూనియర్ కాలేజీలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలోని అన్ని బూతులను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరిశీలించిపోలింగ్ సరళిని గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, రీపోలింగ్ కు తావు లేకుండా పోలింగ్ ప్రశాంతంగా జరగడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్నికల ఏర్పాట్లపై ఓటర్లను వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. రూరల్ డిఎస్ పి ఘట్టమనేని శ్రీనివాసరావు,



నియోజకవర్గంలోని అన్ని స్టేషన్ల సిఐలు, ఎస్సైలు, సిబ్బంది ఆధ్వర్యంలో ఎలాంటి గొడవలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించిన పోలీసులకు ప్రజలు, ఓటర్లు అభినందనలు తెలిపారు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్ నాగలక్ష్మి.ఎస్

విజయవాడ, పెన్ పవర్, నవంబర్, 01,

తొలుత నందిగామ పరిధిలోని అనాసాగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పల్లోట్టి గ్లోబల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కునువినియోగించుకునేలా చేపట్టిన సౌకర్యాలను తనిఖీ చేశారు.అనంతరం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10 పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్, డీఏవీ పబ్లిక్ స్కూల్, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రం, ఓట్ల లెక్కింపు హాల్‌ను సందర్శించి ఎన్నికల సామగ్రి



స్వీకరణ, భద్రపరచడం, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

విజయవాడ నగర పరిధిలోని బిషప్ హాజరయ్య బాలికల ఉన్నత పాఠశాల, బోయపాటి శివరామకృష్ణ విజయవాడ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ నాగలక్ష్మి.ఎస్ సందర్శించి ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు, ఓటర్లకు కల్పించాల్సిన వసతులు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల నియమావళి అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా, ప్రతి దశలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ అధికారులకు స్పష్టం చేశారు.

ఈ సందర్భంలో నందిగామ మున్సిపల్ కమిషనర్ జి.లోవ రాజు, కొండపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

తిరుపతిలో అక్రమ ఓట్ల ఆరోపణలు.. సీసీ కెమెరాలు పరిశీలించాలి: అధికార పార్టీ

అనధికార ఓట్లకు పాల్పడిందని ఆప్ మేయర్ అభ్యర్థి నీరుగట్టు నగేష్ ఆరోపణ



తిరుపతి, పెన్ పవర్, నవంబర్ 01:

తిరుపతిలోని పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఆమ్ ఆద్మీ పార్టీ మేయర్ అభ్యర్థి నీరుగట్టు నగేష్, ఎన్నికల నిర్వహణపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార పార్టీ అనధికార ఓటర్లను తీసుకొచ్చి ఓట్లువేయించిందనిఆరోపించారు.మధ్యాహ్నం మూడు గంటల వరకు ఓటు వేయని వారి జాబితాను ఆధారంగా చేసుకుని ఇతర వ్యక్తులతో ఓట్లు వేయించారని విమర్శించారు.

ఎన్నికల సంఘం అధికారులు పోలింగ్ కేంద్రాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, నిజమైన ఓటర్లే ఓటు వేశారా? లేక బయటి వ్యక్తులు వచ్చి ఓట్లు వేశారా? అనేది తేల్చాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు లేని వ్యక్తులతోఓట్లు వేయించడంతీవ్రమైన నేరమని,ఇలాంటిఅప్రజాస్వామికవిధానాలకుతిరుపతిలోచోటుఉండకూడదన్నారు. ప్రజలుస్వచ్ఛమైనప్రజాస్వామ్యాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఆప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటాచలపతి జనరల్ ఏజెంట్‌గా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు బాలసుబ్రమణ్యం పర్యవేక్షణలో పాల్గొన్నారు. 12వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ప్రతిష్ కృష్ణ, 14వ వార్డు అభ్యర్థి పి. రేవతి, నాయకులు నర్సింహులు, దీపక్, బొంతల రాజేష్ రాయల్, గిరిజ, ఎం. నందిని తదితరులు పాల్గొన్నారు.

యువ ఓటర్ల జోష్. ప్రజాస్వామ్యానికి కొత్త ఉత్సాహం!

విజయవాడ, పెన్ పవర్,నవంబర్, 01,

స్థానిక ఎన్నికల పోలింగ్‌లో యువ ఓటర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తొలిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు యువతీ యువకులు ఎంతో ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములవుతూ తమ తొలి ఓటును నమోదు చేసుకున్నారు.ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడి బాధ్యత అని చాటుతూ యువ ఓటర్లు ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు. యువతలో కనిపిస్తున్న ఈ చైతన్యం ప్రజాస్వామ్యానికి కొత్త ఉత్సాహాన్ని అందిస్తోంది.నా ఓటు – – నా హక్కు.. నా బాధ్యత!



మరో తుపాను ముప్పు.. యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, పెన్ పవర్, నవంబర్, 01,

మరో తుపాను ముప్పు పొంచిఉందని, వచ్చే రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం స్పష్టమైన లిఖితపూర్వక ఆదేశాలిచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రమాదకర భవనాలు, చెట్లను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పోలీస్ శాఖ శాంతిభద్రతలు, సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే వైద్య శాఖ మొబైల్ ఆసుపత్రులు, మందులు తదితరాలను సిద్ధం చేయాలని, పౌర సరఫరాల శాఖ సహాయక శిబిరాలకు అవసరమైన ఆహార పదార్థాలను సమకూర్చాలని సూచించారు. విద్యుత్, రోడ్లు-భవనాలు, అగ్నిమాపక, నీటిపారుదల, పంచాయతీ రాజ్, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, ఐసీడీఎస్ తదితర అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా ఉండి, ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు:

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అదే విధంగా అధికారులు చేసే



సూచనలు పాటించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ప్రత్యేక కమాండ్ కంట్రోల్ కేంద్రాలకు సమాచారమివ్వాలని సూచించారు. ముందుజాగ్రత్తగా విజయవాడ డివిజన్ (75690 08425), తిరువూరు డివిజన్ (08673-251235), నందిగామ డివిజన్ (78930 53534)తో పాటు అన్ని మండలాల్లోనూ కమాండ్ కంట్రోల్ కేంద్రాల నంబర్లు అందుబాటులో ఉంటాయన్నారు. అదే విధంగా జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. ఇందులో వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



పెన్ పవర్ విజయవాడ నవంబర్ 1

వీల్‌చైర్‌పై తల్లిని పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చి ఓటు వేయించిన ఎంపీ కేశినేని చిన్నివిజయవాడలోని లయోలా కళాశాల పోలింగ్ కేంద్రంలో విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ చిన్ని తన సతీమణి జానకీ లక్ష్మితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా తన తల్లిని వీల్‌చైర్‌పై పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చి ఆమెతో కూడా ఓటు వేయించారు.అనంతరం ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. విజయవాడ నగరంలో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారని, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేసేందుకు సౌకర్యాలు కల్పించారని పేర్కొన్నారు.

ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద వీల్‌చైర్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వయోభారంతో ఇబ్బందులు ఉన్నప్పటికీ పెద్దలు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడం సంతోషకరమని తెలిపారు.గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో నమోదైన ఓటింగ్ శాతానికి సమానంగా ప్రస్తుత ఎన్నికల్లోనూ పోలింగ్ నమోదవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత కూడా ఓటు హక్కును నిర్లక్ష్యం చేయకుండా ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరారు.

నగర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చే అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని పిలుపునిచ్చారు.

చీరాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

ఓటింగ్ సరళి, ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

చీరాల, నవంబర్ 1, (పెన్ పవర్):

చీరాల మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రక్రియను బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ పరిశీలించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ జరుగుతున్న తీరును, ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లతో ఎంపీ మాట్లాడి, అక్కడ అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, ఓటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి ఒత్తిడికి, భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, పోలీసు సిబ్బందితో మాట్లాడి పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా



అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

బాలాజీనగర్‌లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉప్పాల దీప్తి విస్తృత ప్రచారం

ప్రచారంలో భారీగా పాల్గొన్న మహిళలు, యువకులు



వేటపాలెం, నవంబర్ 1, (పెన్ పవర్) :

వేటపాలెం పంచాయతీ పరిధిలోని సర్వోదయ కాలనీ ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న ఉప్పాల దీప్తి బాలాజీనగర్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను కలుసుకుంటూ తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొని అభ్యర్థిని వెంట నడిచారు. కాలనీలోని పలు వీధుల్లో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలుసుకున్నారు.

వేటపాలెంలో విద్యార్థులకు పద్య లిఖిత, క్రాస్‌వర్డ్ పోటీలు

వివిధ పాఠశాలల నుంచి 146 మంది విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనడం

వేటపాలెం, నవంబర్ 1, (పెన్ పవర్) :

విద్యార్థుల్లో సాహిత్య అభిరుచిని, భాషా పరిజ్ఞానాన్ని, మేధోశక్తిని పెంపొందించే లక్ష్యంతో వేటపాలెం మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక పోటీలు నిర్వహించారు. బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మొత్తం 146 మంది విద్యార్థులు పాల్గొన్నారు.4వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు పద్య లిఖిత పోటీలు, 10వ తరగతి విద్యార్థులకు క్రాస్‌వర్డ్ పజిల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బండ్ల బాపయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బండ్ల బాపయ్య శెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు చదువుతో పాటు సాహిత్యం, విజ్ఞానానికిసంబంధించినఅంశాలపైఆసక్తి పెంపొందించుకోవాలని



సూచించారు.కిలారు లక్ష్మీతులశమ్మ చారిటబుల్ ట్రస్ట్ తరఫున పి. ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లలిత కళా సమితి కార్యవర్గ సభ్యులు గొల్లపూడి సీతారామ్, నాగమాంబ, కోడూరి ఏకాంబరేశ్వరరావు, ఆవుల పున్నయ్య, రవిబాబు, రాజశేఖర్, రామిశెట్టి నరసింహారావు, బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక సాంకేతికతతో పోలింగ్ సరళిపై ఎస్పీ నిరంతర పర్యవేక్షణ

కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి పరిస్థితుల సమీక్ష.. పోలీసు బృందాలకు అప్రమత్తతపై ఆదేశాలు

పెన్ పవర్ కృష్ణాజిల్లా నవంబర్ 1

కృష్ణాజిల్లాలోజరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి జిల్లాలోనివివిధ పోలింగ్ కేంద్రాల వద్ద కొనసాగుతున్న ఓటింగ్ సరళి, భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యాత్మక పరిస్థితులు తలెత్తితే తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఓటర్లకుఎలాంటిఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, పోలీసు సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అన్ని విభాగాల పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో శాంతిభద్రతలను



పరిరక్షించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు విజ్ఞప్తి చేశారు.పెన్ పవర్ కృష్ణాజిల్లా నవంబర్ 1అత్యాధునిక సాంకేతికతతో పోలింగ్ సరళిపై ఎస్పీ నిరంతర పర్యవేక్షణ

కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి పరిస్థితుల సమీక్ష.. పోలీసు బృందాలకు అప్రమత్తతపై ఆదేశాలు

కృష్ణాజిల్లాలోజరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి జిల్లాలోనివివిధ పోలింగ్ కేంద్రాల వద్ద కొనసాగుతున్న ఓటింగ్ సరళి, భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు.పోలింగ్‌కేంద్రాలవద్దఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యాత్మక పరిస్థితులు తలెత్తితే తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, పోలీసు సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అన్ని విభాగాల పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు విజ్ఞప్తి చేశారు.

ప్రజా తిరస్కారంతో జగన్ చివరకు పులివెందులకే పరిమితమయ్యాడు : ప్రత్తిపాటి

జగన్ అడుగుపెట్టినందువల్లే పులివెందులలో పరిస్థితులు అదుపుతప్పాయి

-రాష్ట్రవ్యాప్తంగా స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోలింగ్ జరిగింది

-35వ వార్డు, బీఆర్ఐజీ హైస్కూల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే

చిలకలూరిపేట , పెన్ పవర్, నవంబర్ 01:

రాష్ట్రంలోఏదోజరుగుతోందని..ప్రపంచాన్నినమ్మించేందుకు జగన్ పులివెందుల కేంద్రంగా రాజకీయ హింసను ప్రేరేపించడానికి ప్రయత్నించాడని, తన పాచికలుపారకపోవడంతో చివరకు ఓటు వేయనంటూ వెనుదిరిగాడని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారుఆదివారం ఆయన చిలకలూరిపేటలో తన ఓటుహక్కునువినియోగించుకున్నారు. 35వ వార్డులోని బీ.ఆర్.ఐ.జీ హైస్కూల్లోని రెండో పోలింగ్ బూత్ లో ఓటు వేసిన అనంతరం, పోలింగ్ కేంద్రం బయట ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

జగన్ అడుగుపెట్టినందునే పులివెందులలో పరిస్థితులు అదుపుతప్పాయి..ముఖ్యమంత్రిచంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారాలోకేశ్ ల సమర్థ నాయకత్వం, సమష్టి అభివృద్ధి, వారి సుపరిపాలనపై ప్రజలుసంతృప్తిగాఉన్నారనేందుకు నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిన పోలింగే నిదర్శమని ప్రత్తిపాటి పేర్కొన్నారు.కూటమిప్రభుత్వంలోప్రశాంతంగా,ప్రజాసా



మ్యబద్ధంగా ఎన్నికలు జరగడాన్ని భరించలేకే జగన్ తన పార్టీశ్రేణుల్ని, కిరాయి మూకల్ని రెచ్చగొట్టి, పులివెందులలోఓటర్లనుభయభ్రాంతులకుగురిచేయడానికి ప్రయత్నించాడన్నారు. జగన్ అడుగుపెట్టినందునే పులివెందులలోపరిస్థితులుఅదుపుతప్పాయని,ఓటేయడానికి కూడా యుద్ధానికి వచ్చినట్టుగా వచ్చి చివరకు ఓటుహక్కువినియోగించుకోకుండానేవెనుదిరిగాడన్నారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి అధికారులు, పోలీసుల్నిదోషులుగా చిత్రీకరిస్తూ, ఓటర్లను భయపెట్టి, పోలింగ్‌నుఅడ్డుకునేందుకువైసీపీఅధినేతప్రయత్నించాడని ప్రత్తిపాటి ఆరోపించారు. ప్రజలు తనతో లేరని గ్రహించినందునేజగన్‌చివరకుపులివెందులకేపరిమితమయ్యాడని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. రాష్ట్రమంతా ప్రశాంతంగా ఎన్నికలు జరిగితే పులివెందులలోనే పోలింగ్ కు అడ్డంకులు ఏర్పడటం ఏమిటని ఎమ్మెల్యే ప్రశ్నించారు.నాడు గెలుపుకోసం జగన్ సృష్టించిన రాజకీయ హింస.. ఎన్నికల చరిత్రకే మాయని మచ్చ 2021లో టీడీపీ నాయకుల్ని అక్రమంగా అరెస్ట్ చేశారని, చిలకలూరిపేటలో వారు మద్యం బాటిళ్లు వాహనాల్లో పెట్టి, ఓటర్లకు మద్యం, డబ్బులు పంచుతున్నారని తప్పుడు కేసులు పెట్టించి అరెస్ట్ లు చేయించారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. గెలుపుకోసం అధికారంలో ఉన్నప్పుడ జగన్ సృష్టించిర రాజకీయ హింస రాష్ట్ర ఎన్నికల చరిత్రకే మాయని మచ్చగా మిగిలిందన్నారు. నాడు అధికార గర్వంతో అడ్డగోలుగా ప్రవర్తించినవారు నేడు నీతిమంతుల్లా మాట్లాడుతున్నారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రజలు నిర్భయంగా, నిస్పంకోచంగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని, అధికారులు, పోలీసులు వారికి సహకరిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ మాదిరి కూటమి నాయకులు ఎవరూ ఎక్కడా అధికార దుర్వినియోగం, అరాచకాలు చేయలేదని, ప్రజాస్వామ్యానికి కట్టుబడి, రాజ్యాంగానికి లోబడి నడుచుకున్నారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, పెన్ పవర్, నవంబర్, 01,

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలోని ప్రతి దశలోనూ అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని.. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లతో పటిష్ట సమన్వయంతో పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఆదివారం విజయవాడ నగరపాలక సంస్థతో పాటు కొండపల్లి, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట మున్సిపాలిటీల ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అదేవిధంగా కొండపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్న తీరును, ఎన్నికల సిబ్బంది విధుల



నిర్వహణను పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, పోలింగ్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా పోలింగ్ అనంతరం కీలకపాత్ర పోషించే రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను తనిఖీ చేశారు. పోలింగ్ సామగ్రి స్వీకరణ, భద్రపరిచే విధానం, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, ఓట్ల లెక్కింపు కోసం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, అవసరమైన మౌలిక ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని, పోలింగ్ అనంతర ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి. విజయకుమార్

విజయవాడ, పెన్ పవర్, నవంబర్ , 01

జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి.విజయకుమార్ ఆదివారం విజయవాడ అర్బన్ పరిధిలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్న తీరును, ఓటర్ల భాగస్వామ్యాన్ని, పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కల్పించిన మౌలిక సదుపాయాలు, తాగునీరు,క్యూలైన్ల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి పోలింగ్ నిర్వహణకు



సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, వ్యయ పర్యవేక్షణ నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చూడాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరిని పాటిస్తూ విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.

హాలహర్వి మండలంలో విస్తృత ప్రచారం చేస్తున్న వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి.





పెన్ పవర్, నవంబర్ 01

ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. చాకిబండ, బేవినహాల్, కొక్కరచేడు, హాలహర్వి, బాపురం, గూళ్యం గ్రామాల్లో నిర్వహించిన జడ్పీటీసీ అభ్యర్థి సావిత్రమ్మ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విద్య, వైద్య రంగాలతో పాటు రైతులు, మహిళలు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం ప్రజలను నిరాశకు గురిచేస్తోందని విమర్శించారు.

అదేవిధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గతంలో తనను సైతం అక్రమంగా 70 రోజుల పాటు జైలులో ఉంచారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రస్తావించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ చేయకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని, బీ-ఫారాలు లాక్కోవడం, నామినేషన్లు ఉపసంహరించుకునేలా పోలీసుల ద్వారా ఒత్తిడి తీసుకురావడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.

కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్న ఎమ్మెల్యే.. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ, ప్రజల భవిష్యత్తుకు భరోసా కావాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పులివెందులలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన మరియు ప్రత్యక్ష ప్రసారం

పెన్ పవర్, నవంబర్ 01



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల పర్యటన స్థానికంగా మరియు సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. పులివెందుల ప్రాంతంలో ఆయన పర్యటిస్తున్న దృశ్యాలను 'సాక్షి టీవీ' ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఈ లైవ్ ప్రసారానికి సంబంధించి యూట్యూబ్ లైవ్ చాట్‌లో వేలాది మంది నెటిజన్లు పెద్ద ఎత్తున స్పందిస్తూ కామెంట్లు చేశారు. భారీ జనసమూహం మధ్య వైఎస్ జగన్ పర్యటన కొనసాగగా, అభిమానులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీనికి సంబంధించిన రాజకీయ పరిణామాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి

జనసేన, టీడీపీ నేతల మధ్య ఘర్షణ



పెన్ పవర్, నవంబర్ 01

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మన్యం జిల్లాలో అప్పాడ ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం సందర్భంగా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మరియు జనసేన పార్టీల కార్యకర్తలు, నేతల మధ్య తీవ్ర ఉద్రిక్తత, ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని జనసేన నేతలు నిలదీయడంతో ఒక్కసారిగా ఈ ఉద్రిక్తత ప్రారంభమైంది.

ఈ క్రమంలో పరిస్థితి మరింత చేయి దాటి, టీడీపీ నాయకులు జనసేన నేతలపై కర్రలతో దాడి చేసినట్లు సమాచారం వెలువడింది. ఇరువర్గాల మధ్య జరిగిన ఈ తీవ్ర వాగ్వాదం మరియు ఘర్షణ కారణంగా ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు వీడియో ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల వేళ రెండు మిత్రపక్ష పార్టీల మధ్య జరిగిన ఈ ఘర్షణ స్థానికంగా కలకలం రేపింది.

ఆలూరు మండలం పరిధిలోని హులేబీడు గ్రామంలో జోరుగా జెడ్ పి టి సి స్వతంత్ర అభ్యర్థి బెంగళూరు కిషోర్ ప్రచారం

పెన్ పవర్, నవంబర్ 01



ఆలూరు జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థి బెంగళూరు కిషోర్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. హులేబీడు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకుని తనకు మద్దతు తెలపాలని అభ్యర్థిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వారి ఆదరాభిమానాలనుపొందేందుకుప్రయత్నిస్తున్నారు .

పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. గ్రామంలోని ప్రజలు, యువత, మహిళలను కలుస్తూ తనకు ఒక అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బెంగళూరు కిషోర్ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గ్రామాల్లో కొనసాగుతున్న ఆయన ప్రచారంతో ఆలూరు జడ్పీటీసీ ఎన్నికల రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారుతున్నాయి. ఈ తరుణంలో ఆయన ప్రతి ఒక్క ఓటర్ ని కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఒక్క అవకాశం నాకు కల్పించండి మన మండలంలోని ప్రతి సమస్య పరిష్కారానికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అని ఆయన ఓటర్ దేవుళ్లను బ్యాట్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో నన్ను గెలిపించాలని వేడుకుంటున్నారు. టీ హోటల్ దగ్గర పోయి టీ చేయడం, బేల్దారి దగ్గరకు పోయి కంకర కలపడం, పొలాల్లో పనిచేస్తున్న రైతు కూలీల దగ్గరకు వెళ్లి వారికి సహాయం చేయడం వంటి కార్యక్రమాలు చేస్తూ ఓటర్లకు దగ్గరవుతూ వారి మన్ననలు పొందుతున్నారు. అడిగిన ప్రతి ఓటరు ఆయన హామీ ఇస్తూ ఆశీర్వదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు కిష్టారు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ ఓటు వేశాక ఇంటికి వెళ్ళాలి: DIG ప్రవీణ్

పెన్ పవర్, నవంబర్ 01



మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజున పులివెందులలోనే ఉంటానన్న మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యాఖ్యలపై డీఐజీ కోయ ప్రవీణ్ స్పందించారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి జగన్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని, అయితే ఓటు వేసిన వెంటనే ఆయన నేరుగా ఇంటికి వెళ్లాలని డీఐజీ ఆదేశించారు.

పులివెందుల పట్టణంలో తిరగడానికి ఆయనకు అనుమతి లేదని, చట్టాన్ని గౌరవించి ఆయన నిబంధనలను పాటిస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీస్ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

గుడిపేటలో ప్రకృతి విపత్తుల నిర్వహణ శిక్షణలో ఐదవ రోజు కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

పెన్ పవర్, నవంబర్ 01





మంచిర్యాల జిల్లా గుడి పేటలో ఉన్న 13వ బెటాలియన్ కమాండెంట్ శిక్షణ శిబిరంలో ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల కరీంనగర్కు చెందిన 91 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వారం రోజుల ప్రకృతి విపత్తుల నిర్వహణ శిక్షణలో ఐదో రోజు ప్రాణాలను కాపాడటానికి నీటిలో రక్షణ పద్ధతులు, ఈత కొట్టడం అనేది ఒక మంచి వ్యాయామం మరియు అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడుతుంది. నీటి అడుగున రక్షణ పద్ధతుల కోసం ప్రత్యేక శిక్షణ, అలాగే నీటి అడుగున రక్షణ చర్యల కోసం బోటింగ్ శిక్షణ ఉపయోగకరంగా ఉంటుంది. జల ప్రమాదం నుండి సంరక్షించుకోవడం పై అవగాహన తో పాటుగా సమాజంలో భయం పోగొట్టే వివిధ అంశాలపై శిక్షణ అందజేస్తున్నారని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ తెలియజేశారు. ఇలాంటి శిక్షణలు విద్యార్థులకి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఎంతో ఆవశకమని వరదలు వచ్చినప్పుడు, నదులు ఉప్పొంగు నప్పుడు అత్యవసర పరిస్థితుల్లో ఎస్ ఆర్ ఆర్ కళాశాల ఎల్లప్పుడు ముందు ఉంచాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సూచిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి గారు అభినందించారు. ఈ శిక్షణలో శిక్షకులు శ్రీ దుంపేట వెంకటేష్ గూండా రాకేష్, తోగరు దిలీప్, సింగని రంజిత్, ఎత్తిన రాజశేఖర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని అశోక్ సమన్వయం చేశారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కాంపెల్లి అర్జున్, డాక్టర్ గుర్రం రాజేందర్, శ్రీమతి బి ఎలిజిబెత్ రాణి, డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ మెట్టు వెంకటేశ్వర్లు తెలియజేశారు.... ఎలుక సాయికిరణ్, సౌజన్య, విష్ణు, మధులేక, శాతవాహన విశ్వ విద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త ప్రొఫెసర్ ఈ. మనోహర్ అభినందించారు.

ఆలూరు నియోజకవర్గం ములుగుంద లో టిడిపి అభ్యర్థుల గెలుపుకై ఉమ్మరంగా ప్రచారం చేస్తున్న ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి.



పెన్ పవర్, నవంబర్ 01

ఆలూరు నియోజకవర్గం పరిధిలోని ఆస్పరి మండలం ములుగుంద గ్రామంలో టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి శివప్రసాద్ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో టిడిపి జనసేన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఎంపీటీసీ 1 టిడిపి మల్లికార్జున రెడ్డి, ఎంపీటీసీ 2 టిడిపి మనోహర్, జడ్పిటిసి అభ్యర్థి జనసేన ఉదయ్ కుమార్ లను వారి గుర్తుల కు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె పార్టీ శ్రేణులకు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కూటమి ప్రతి నాయకుడు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని ఆ సమస్యను పరిష్కారం చేయడానికి తమ వంతు కృషి చేయాలని ఆమె పార్టీ శ్రేణులకు తెలియజేశారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను మా దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తెర్నేకల్ వెంకప్ప మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో భారీగా అవకతవకలు అధికారులు స్పందించి వెంటనే అరికట్టాలి...!

-ఎల్ -2 ఎల్- 3 జాబితాలపై సమగ్ర విచారణ జరపాలి
నోటరీ ఆక్టివిటీ లేకుండానే అర్హులైన వారిని ఎల్1 లోకి మార్చాలి
జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన "చుక్క గంగారెడ్డి"

పెన్ పవర్, నవంబర్ 01



గ్రామాల్లో అధికారులు, నాయకులు కుమ్మక్కై వసూళ్ల కోసమే ఎల్ టు ఎల్వెలుగా ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారు చేశారని సామాజిక కార్యకర్త ప్రముఖ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఇందిరమైండ్ల లబ్ధిదారుల ఎంపికలో వినిపిస్తున్న " అవకతవకల ఆరోపణల " పై సమగ్ర విచారణ జరిపించాలని చుక్క గంగారెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ ను కోరారు. పూరి గుడిసెలు,రేకుల ఇల్లు, అదే ఇండ్లలో నివసిస్తున్న అర్హులైన పేదలను ఎల్2 ఎల్3 జాబితాలో చేర్చడంతో వారు తీవ్ర ఇబ్బందులు, ఆందోళనకు ఆర్థిక నష్టాలకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు, ఎల్1 లోకి పేరు మార్పిస్తామని , ఇండ్లు మంజూరు చేస్తామని గ్రామాల్లో కొందరు దబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని ఆయన సూచించారు, అధికారులు, సిబ్బంది చేసిన సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్ది, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను సరైన కేటగిరీలో చేర్చి, వారికి ఇందిరమ్మ ఇల్లా మంజూరు పత్రాలు వెంటనే జారీ చేయాలని చుక్కగంగారెడ్డి డిమాండ్ చేశారు. అక్రమ వసూలు ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు అర్హులైన పేదలకు న్యాయం చేయకపోతే లబ్ధిదారుల పక్షాన జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చుక్కగంగారెడ్డి హెచ్చరించారు.

రవితేజ ఇరుముడి మూవీ నిర్మాతలకు మంత్రి వివేక్ కార్మిక శాఖ నోటీసులు

-సినిమాలో ఓ మైనర్ బాలికతో షూటింగ్ నిర్వహించడంతో నోటీసులు జారీ



పెన్ పవర్, నవంబర్ 01

రవితేజ నటించిన ఇరుముడి సినిమాలో బాలిక సినిమా షూటింగ్‌లో నటించడానికి ముందు జిల్లా మేజిస్ట్రేట్ అనుమతి తీసుకున్నారా?

అలాగే బాలిక తల్లిదండ్రుల నుండి అధికారిక సమ్మతి పత్రం పొందారా అంటూ మూవీ టీంను ప్రశ్నలు అడిగిన తెలంగాణ కార్మిక శాఖ జాయింట్ కమిషనర్

బాలికకు సంబంధించిన కాల్ షీట్లు, అటెండెన్స్ రికార్డులు, షూటింగ్‌లో పాల్గొన్న పని గంటల వివరాలు, బాలిక చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా తీసుకున్న చర్యలు, ఆమె భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక సంరక్షకుడిని నియమించారా అనే వివరాలు స్పష్టం చేయాలని ఆదేశంబాలిక పారితోషికంలో 20 శాతం ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో జమ చేశారా, సినిమా ప్రమోషన్ ఈవెంట్లు, ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బాలిక పాల్గొనేలా చేయడంపై వివరణ ఇవ్వాలని కోరిన అధికారులుఈ మొత్తం వ్యవహారానికి సంబంధించిన పూర్తి ఆధారాలతో నవంబర్ 4 ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని సినిమా నిర్మాతలకు నోటీసులు జారీ చేసిన కార్మిక శాఖ అధికారులు ఈ విషయంలో సినీ వర్గాలు ఎలాంటి కామెంట్ చేయలేదు

ఓటు హక్కు వినియోగించుకున్న అబ్దుల్ అజీజ్

పెన్ పవర్, నవంబర్ 01



ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. నెల్లూరులోని హరనాథపురం రెండో వీధిలో గల రత్నం స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. ఆయనతో పాటు భార్య షర్మిల, సోదరుడు అబ్దుల్ జలీల్, సోదరుడి భార్య ఫౌజియా, కుమారుడు అబ్దుల్ హక్ కూడా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని 72 వార్డుల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని అబ్దుల్ అజీజ్ ధీమా వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థులు గెలిచిన అనంతరం నెల్లూరు నగరాన్ని మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

అన్ని వేళలా పేదలతో కల్యాణపు నవాబు మమేకం...

పెన్ పవర్, నవంబర్ 01



కూరాడ జనసేన ఎంపీటీసీ అభ్యర్థి కల్యాణపు నవాబు పేదలకు ఏ ఆపద వచ్చినా...సేవలు అందిస్తూ అన్ని వేళలా పేదలతో మమేకమవుతున్నారని ఆ ఎంపీటీసీ సెగ్మెంట్ ప్రజలు అంటున్నారు. కూరాడ సెగ్మెంట్‌లో జనసేన అభ్యర్థి నవాబు ఆదివారం ఇంటింటికీ తిరిగి గాజు గ్లాసు గుర్తుకు తనతో పాటు జెడ్పీటీసీ అభ్యర్థి వర్రె బలరామకష్ణకు గాజు గ్లాసు గుర్తుకు రెండు ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో శ్రీ కొండలమ్మ ఆలయ చైర్మన్ ఈదే మోహన్, కూటమి నాయకులు బాసా రాంబాబు, శీరం రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో 'ఓట్ చోరీ' ర్యాలీలో మంత్రి జూపల్లి కృష్ణారావు బృందం




పెన్ పవర్, నవంబర్ 01

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓట్ చోరీ' ర్యాలీలో రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నేతృత్వంలోని కొల్లాపూర్ నియోజకవర్గం నాయకులు కర్యకర్తలు రామ్ లీలా మైదానంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మాజీ యం,పి,పి, సూర్య ప్రతాప్ గౌడ్ కొల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు పెద్దకొత్తపల్లి మండల సర్పంచులు మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ పిలుపుతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి తరలిరాగా, మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలోని బృందం కూడా ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపింది. రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన ఈ భారీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.5,000 ఆర్థిక సాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి

పెన్ పవర్, నవంబర్ 01



జేపీ నగర్ తండా గ్రామానికి చెందిన జానీ అనారోగ్యంతో బాధపడుతూ కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం తో కలిసి ఆసుపత్రికి వెళ్లి జానీని పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని ఆకాంక్షిస్తూ రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో దీ=నా పార్టీ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, వార్డు సభ్యులు సునీత ఆనంద్, నరేష్, కిషోర్,గోపాల్ నాయకులు రామకృష్ణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు....

వెల్జాల్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫోటో స్టూడియోను ప్రారంభించిన డిసిసి ఉప అధ్యక్షులు ఏ భగవాన్ రెడ్డి



పెన్ పవర్, నవంబర్ 01



కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫోటో స్టూడియో ప్రారంభోత్సవ నికి యజమాని బాలు ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొని షాప్ ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏ .భగవాన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగడం చాలా సంతోష దయకం అని చెప్పారు బాలు వ్యాపారంలో దినదిన అభివృద్ధి చెందాలని కోరారు.అనంతరం షాప్ యజమాని బాలు దంపతులను భగవాన్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ అజీజ్ బాలు దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.షాప్ యజమాని వచ్చిన అతిథులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉప అధ్యక్షులు ఏ భగవాన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి వెంకట్ రెడ్డి,చౌదర్ పల్లి సర్పంచ్ మెరిగె భారతమ్మ గోపాల్,వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు,అజీజ్,నాయకులు రామ్ రెడ్డి,రవి కిరణ్ రెడ్డి,వద్దే రాజు,రాఘు వెందర్ గౌడ్,యోగానంద రెడ్డి,భాస్కర్,పులిజాల విష్ణు,సాయి,పర్వతాలు,కాలే కృష్ణయ్య, గ్రామస్తులు,యువకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఏ విద్యార్థి కూడా ఖాళీ కడుపుతో పాఠశాలకు వెళ్లకూడదు



- అనిగౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు!

పెన్ పవర్, నవంబర్ 01



తెలంగాణ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదిలిఈ నిర్ణయం ఒక గొప్ప లక్ష్యంగా మారి తెలంగాణ!

స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది!

ఈ కార్యక్రమాన్ని అమలు చేసే అవకాశం హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్కు ఇచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ 20 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషక విలువలతో కూడిన అల్పాహారం అందుతుంది. ఈ స్థాయిలో విద్యార్థులకు ప్రతిరోజూ బ్రేక్‌ఫాస్ట్ అందించే కార్యక్రమం భారతదేశంలోనే ప్రత్యేకమైనది. భవిష్యత్తులో ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్‌గా నిలిచే అవకాశం ఉందని తెలిపారు!

సీతానగరంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

పెన్ పవర్, నవంబర్ 01

మండల పరిధిలోని సీతానగరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం 'సవ శకం' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ కొమ్ముగిరి బిక్షం శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత గోలి శ్రీనివాస్ రెడ్డి

బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకోవాలి గోలి శ్రీనివాస్ రెడ్డి



పెన్ పవర్, నవంబర్ 01



వెల్దండ మండలంలోని చౌదర్‌పల్లి, లింగారెడ్డి పల్లి,గ్రామపంచాయతీలోమహబూబ్‌నగర్‌రంగారెడ్డిహైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత అని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతి, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత, రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, యువతకు భరోసా, రైతులకు ఇచ్చిన హామీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను పట్టభద్రులు ప్రశ్నించాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమయంలో ప్రజలు తమ ఓటు ద్వారా సమాధానం చెప్పాలని పేర్కొన్నారు.

పట్టభద్రులంతా చైతన్యవంతులై ప్రజా సమస్యలపై పోరాడే నాయకత్వానికి మద్దతుగా నిలవాలని, ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల దీ=నా పార్టీ అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమారు ,మాజీ ఎంపీటీసీ లు ఇస్లావత్ నాగులు నాయక్,జంగిలి జ్యోతి నిరంజన్,సింగిల్ విండో డైరెక్టర్ మొక్తల శేఖర్,మాజీ సర్పంచ్ లు వెంకట్ రెడ్డి,బాలక్కయ్య, అంజి నాయక్, సురేందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్,దీజ సెల్ అధ్యక్షులు నర్సింహా,రాజ సెల్ అధ్యక్షులు నాగయ్య,

ఉప సర్పంచ్ లు ,మెండె కొండల్ యాదవ్,బాలయ్య గౌడ్,రాజీవ్,గ్రామ కమిటీ అధ్యక్షులు తిరుపతయ్య, వార్డు సభ్యులు,సునీత ఆనంద్,బాలు, మల్లేష్,గోపాల్,అశోక్,నాయకులు డీలర్‌వెంకటయ్య,అంజిమాస్టర్,అశోక్,బాబురావు, భాస్కర్, భరత్, శేఖర్ రెడ్డి,రాజు,ఒగ్గు వెంకటయ్య, నర్సింహా,రాజేందర్,ప్రవీణ్,గిరి,నర్సింహా,మల్లేష్‌సెట్,భీమయ్య,ప్రభాకర్,మహేష్,రామచంద్రయ్య, శ్రీను,పోచయ్య,రాజేందర్‌ప్రసాద్,అశోక్,రామాదాసు,సాంబులు,నాగయ్య,ఒగ్గుబాలరాజ్,శ్రీను,సైదయ్య, దశరత్,భాస్కర్,రవి,ప్రసాద్,బాలునాయక్,నగేష్, బర్కం గణేష్,వెంకట్,తరుణ్,కృష్ణ, అర్జున్ భారత్, మధు, రమేష్, మహేష్, శివ, మహేష్, విజయ్ గౌడ్, మల్లేష్, శేఖర్, జంగయ్య, వెంకటయ్య, రామస్వామి, నిరంజన్, నరయ్య,స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల లో రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



పెన్ పవర్, నవంబర్ 01



జగిత్యాల పట్టణందేవిశ్రీ గార్డెన్ లో గోజిరాయ్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల బహుమతుల అందజేసిన మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి లు చేసారు

మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..

రాష్ట్రస్థాయి కరాటే పోటీలను జగిత్యాలలో నిర్వహించడం జగిత్యాలకే గర్వ కారణం.కరాటే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది.. కరాటే సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరం.. కరాటే ఆత్మ రక్షణతో పాటు శారీరక, మానసిక వికాసాన్ని పెంపొందిస్తుంది.

క్రీడలకు పాఠశాల స్థాయి నుంచి ప్రోత్సాహం అందించాల్సిన ప్రభుత్వం ఆశించిన స్థాయిలో చొరవ చూపడం లేదు.

అన్ని పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి, క్రీడలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ప్రోత్సాహకం అందించాలి.

నా చిన్నతనంలో ఆటలు ఆడుకునేందుకు పాఠశాల సమయంలో ప్రత్యేక పీరియడ్ ఉండేది.

ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఆటలకు సరైన సమయం కేటాయించ లేకపోవడంతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి పెరుగుతుంది.

చదువుతోపాటు ఆటలకు సమ ప్రాధాన్యత ఇస్తూ క్రీడలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉంది.

విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలి తద్వారా ఆయా క్రీడల్లో నైపుణ్యం సాధిస్తారు.

విద్యార్థులకు కరాటే నేర్పించేందుకు తల్లిదండ్రుల చూపిస్తున్న ప్రోత్సాహం అభినందనీయం.

మానసిక వికాసం తోనే విద్యాభ్యాసానికి సార్థకత ఏర్పడుతుంది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ జీనాత్ పర్వీన్ మున్న , కౌన్సిలర్ ప్రదీప్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు

లైఫ్ స్టార్ హాస్పిటల్స్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కేతావత్ బీల్యా నాయక్

పెన్ పవర్, నవంబర్ 01

చింతపల్లి మండల పరిధిలోని మాల్ వేంకటేశ్వర నగర్‌లో గల లైఫ్ స్టార్ హాస్పిటల్స్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హాస్పిటల్ యాజమాన్యం వినోద్ కుమార్, శ్రీనివాస్ రావుల ప్రత్యేక ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమానికి హాజరై, హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్యులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం కేతావత్ బీల్యా నాయక్ మాట్లాడుతూ... ప్రతి చిన్న వైద్య సాయం కోసం లేదా అత్యవసర పరిస్థితుల్లో హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా, స్థానికంగానే అత్యాధునిక వైద్య పరికరాలు, మౌలిక వసతులతో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు. అనుభవజ్ఞులైన నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో నాణ్యమైన చికిత్స అందిస్తూ, స్వల్ప కాలంలోనే ఎంతో మంది రోగులను ఆరోగ్యవంతులుగా మార్చి ప్రజల నమ్మకాన్ని, మన్ననలను ఈ హాస్పిటల్ సంపాదించుకుందని కొనియాడారు.

ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు తక్కువ ఖర్చుతో అన్ని రకాల శస్త్రచికిత్సలు సర్జరీలు అత్యవసర వైద్య సేవలు అందిస్తూ,పేదలకుబాసటగానిలుస్తున్నందు కుహాస్పిటల్ యాజమాన్యానికి,

వైద్య బృందానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ ఆసుపత్రి మరిన్ని ఆధునిక సేవలను విస్తరిస్తూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ కాశగోని వెంకటయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుతోట నర్సింహ, గోట్టె పర్వతాలు, కేతావత్ హరి నాయక్, కాశగోని యాదయ్య, నరేష్ పోలేపల్లి, శేఖర్, రాజీవ్, మోగుతాల దుర్గయ్య గౌడ్, పిట్టల యాదయ్య, జైపాల్ నాయక్, నాగార్జున, గోవింద రాజు, హాస్పిటల్ సిబ్బంది స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బియ్యం ధరలపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

పెన్ పవర్, నవంబర్ 01

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో విపరీతంగా మరియు అడ్డగోలుగా పెరుగుతున్న బియ్యం ధరలను నియంత్రించి, సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. బియ్యం మిల్లుల యజమానులు మరియు టోకు వ్యాపారులతో జరిపిన విస్తృత స్థాయి చర్చల అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయాలను అధికారికంగా ప్రకటించింది.

ప్రధానంగా ఇరవై ఆరు కిలోల బరువుతో ప్యాక్ చేసి విక్రయించే వివిధ రకాల బియ్యం రకాలను బట్టి గరిష్ట రిటైల్ ధరలను ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించింది. ఈ కొత్త ధరల విధానం ప్రకారం కిలో సాధారణ రకం బి.పి.టి. లేదా కె.ఎన్.ఎం. రూ. 66 గా, నాణ్యమైన ఆర్.ఎన్.ఆర్. లేదా తెలంగాణ సోనా రకం రూ. 74 గా, అలాగే అత్యుత్తమ హెచ్.ఎం.టి. లేదా జె.ఎస్.ఆర్. రకం బియ్యం ధర రూ. 79 గా నిర్ణయించబడ్డాయి.

రాష్ట్రంలోని అన్ని మిల్లులు, టోకు మరియు చిల్లర వ్యాపారులు ఎటువంటి నిబంధనలకు విరుద్ధంగా వెళ్లకుండా, తప్పనిసరిగా ఈ ధరల వివరాలతో కూడిన ప్రకటన బోర్డులను తమ దుకాణాల వద్ద వినియోగదారులకు కనిపించేలా స్పష్టంగా ప్రదర్శించాలని



ప్రభుత్వం కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ నిబంధనలను ఉల్లఘించి ఎవరైనా సరే నిర్ణయించిన ధరలకంటే అధిక ధరలకు బియ్యాన్ని విక్రయిస్తే, అలాంటి వారిపై అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తీవ్రంగా హెచ్చరించింది.

పులివెందులలో జగన్ రోడ్ షో..
పోలింగ్ వేళ హైడ్రామాపై టీడీపీ అభ్యంతరాలు



పులివెందుల మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పోలింగ్ జరుగుతున్న సమయంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ రోడ్డుపైకి రావడం.. భారీ వాహనాలతో ర్యాలీగా వెళ్లడం ఇప్పుడు రాజకీయ వివాదానికి దారితీసింది. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్నప్పుడు ఈ తరహా వ్యవహారాలకు ఎలా అనుమతి ఇస్తారంటూ కూటమి నేతలు ప్రశ్నిస్తున్నారు. జగన్ పర్యటనను ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపే చర్యగా టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

పులివెందులలో తొలిసారిగా ఎన్నికలు ప్రశాంతంగా.. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కూటమి నేతలు చెబుతున్నారు. అయితే ఈ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచే వైసీపీ నేతల వ్యవహారశైలిపై టీడీపీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. నామినేషన్ల దశ నుంచే ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయని.. ఇప్పుడు పోలింగ్ రోజున కూడా వివాదాలకు తెరలేపుతున్నారని ఆరోపిస్తున్నారు.

జగన్ పులివెందులకు చేరుకోవడానికి ముందే హెలికాప్టర్ ల్యాండింగ్ అంశం వివాదాస్పదమైంది. అనుకున్న సమయానికి కంటే ముందే వచ్చి జగన్ రచ్చ చేశారని అంటున్నారు.. దీంతో నిబంధనల ప్రకారం ల్యాండింగ్ విషయంలో వివాదమైంది. టైం పాటించకుండా అధికారులను కంగారుపెట్టిన జగన్ తీరు తీవ్ర వివాదమైంది. హెలికాప్టర్ కొంతసేపు గాల్లోనే చక్కర్లు కొట్టి నానా హంగామా సృష్టించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.. చివరకు అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. జగన్ సమయపాలన పాటించకపోవడమే ఈ వివాదానికి కారణమని అంటున్నారు.మరోవైపు జగన్ పులివెందులలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా చేసిన హంగామా తీవ్ర వివాదమైందని టీడీపీ నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో భారీ వాహనాలతో ర్యాలీగా వెళ్లడం ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. ఒకవైపు తనను అడ్డుకుంటున్నారంటూ ఆరోపణలు చేస్తూనే మరోవైపు కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు సాగడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు కూటమి వర్గాలు చెబుతున్నాయి. ఇక పోలింగ్‌కు ముందు పులివెందులలో వాహనాలు దగ్ధమైన ఘటన కూడా రాజకీయ దుమారం రేపింది. మూడు కార్లు, పది ద్విచక్ర వాహనాలు, ఒక ట్రాక్టర్‌ను వైసీపీ నేతలు దగ్ధం చేసినట్టు కూటమి నేతలు ఆరోపిస్తున్నారు.నామినేషన్ల దశ నుంచి పులివెందులలో వైసీపీ నేతలు ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్ల విషయంలోనూ ఇరు పార్టీల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. వైసీపీ కార్యకర్తలు గొడవలకు కారణమవుతున్నారని టీడీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. హింసను ప్రేరేపించేలా ఎవరైనా వ్యవహరించినా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికే పులివెందులలో వైసీపీ కార్యకర్తల రాళ్లదాడులు, తోపులాటలతో బీభత్సం సృష్టించారని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. సుమారు వెయ్యి మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ దూకుడుతో ఎన్నికల ప్రక్రియకు భంగం కలగుతోందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

పులివెందుల ఎన్నికలు ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకే ముప్పు తెచ్చిపెట్టాయని టీడీపీ నేతలు అంటున్నారు. జగన్ పర్యటన, హెలికాప్టర్ ల్యాండింగ్ వివాదం.. ర్యాలీ, వాహనాల దహనం, పోలింగ్ ఏజెంట్లపై ఆరోపణలతో ఇలా వరుస పరిణామాలు ఎన్నికల వేడిని మరింత పెంచాయి. ఈ వ్యవహారంపై ఎస్ఈసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? వైసీపీ ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై చర్యలు ఎలా ఉండబోతున్నాయన్నది వేచి చూడాలి.

ఓటు వేయకుండా నేలపై కూర్చొని జగన్ నిరసన..
పులివెందులలో నాటకీయ పరిణామాలు



వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో అనూహ్యమైన రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పులివెందుల మున్సిపల్ ఎన్నికల వేళ జగన్ తీసుకున్న సంచలన నిర్ణయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఆయన తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి నిరాకరించడమే కాకుండా రిటర్నింగ్ అధికారి (ఆర్వో) కార్యాలయం ఎదుట నేలపై కూర్చొని నిరసనకు దిగడం సంచలనమైంది.

ఎన్నికల ప్రక్రియలో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని.. వైఎస్సార్‌సీపీకి చెందిన పోలింగ్ ఏజెంట్లను భయభ్రాంతులకు గురిచేసి బయటకు పంపించేశారని జగన్ ఆరోపించారు. అధికార కూటమి నేతలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. సొంత నియోజకవర్గంలోనే మాజీ ముఖ్యమంత్రికే ఈ పరిస్థితి ఎదురైతే రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని.. వెంటనే ప్రభావిత వార్డుల్లో రీపోలింగ్ నిర్వహించాలని ఆర్వోను డిమాండ్ చేశారు.

ఆర్వో ఆఫీస్ ముందు నేలపై బైఠాయించిన జగన్ ఈ సందర్భంగా ఊహించని ప్రకటన చేశారు. ఈ ఎన్నికల్లో తాను ఓటు వేయబోనని స్పష్టం చేశారు. "ఎన్నికలు ధర్మబద్ధంగా.. న్యాయబద్ధంగా జరిగేలా రీపోలింగ్ నిర్వహిస్తేనే నేను వచ్చి ఓటు వేస్తాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో నేను వెళ్లి ప్రశాంతంగా ఓటు వేస్తే ఎన్నికల ప్రక్రియ అంతా సవ్యంగా సాగుతోందనే తప్పు సంకేతాలు ప్రజల్లోకి వెళ్తాయి. అందుకే ఈ అన్యాయాన్ని నిరసిస్తూ ఓటుకు దూరంగా ఉంటున్నాను" అని ఆయన పేర్కొన్నారు.ఒక మాజీ ముఖ్యమంత్రి స్థాయి నాయకుడు తన సొంత నియోజకవర్గంలో ఓటు వేయకుండా నిరసన తెలపడం.. ఆర్వో ఆఫీస్ ముందు నేలపై కూర్చోవడం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది. జగన్ నిర్ణయంతో పులివెందుల మున్సిపల్ ఎన్నికల చుట్టూ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. జగన్ నిరసన డిమాండ్లపై ప్రభుత్వం ఎలా స్పందిస్తారనే దానిపై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది.

డైరెక్ట్ గా జగన్ కాన్వాయ్ కే అడ్డం పడిన దస్తగిరి !





దస్తగిరి అంటే వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా జనాలకు తెలుసు. బెయిల్ మీద ఉంటూ ప్రస్తుతం పులివెందులలో ఉంటున్నాడు. అంతే కాదు వివేకా హత్య కేసులో అప్రూవర్ గా కూడా మారిపోయాడు. ఆ దస్తగిరి ఇపుడు ఏకంగా మాజీ సీఎం వైసీపీ అధినేత జగన్ కాన్వాయ్ కే అడ్డంగా తన స్కార్పియో వాహనాన్ని పెట్టడం అంటే ఇది సోషల్ మీడియాను ఊపేసే న్యూస్ గానే ఉందిపుడు. ఎక్కడ నుంచి వచ్చాడో ఏమో తెలియదు కానీ జగన్ కాన్వాయ్ కి అడ్డంగా తన స్కార్పియో ని పెట్టి దస్తగిరి దేరింగ్ గానే నిలిచాడు అంటున్నారు.

జెడ్ ప్లస్ కేటగిరీ :

ఇక చూస్తే వైసీపీ అధినేత జగన్ జెడ్ ప్లకేటగిరీలో ఉంటారు. ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఆయనకు ఇది వీవీఐపీ హోదా అన్న మాట. ఆయనకు జెడ్ ప్లస్ కేటగిరీలో భద్రతా సిబ్బంది సంఖ్య 59 గా ఉంటుంది. జెడ్ ప్లస్ భద్రతను బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని ఎస్కార్ట్‌ను కూడా జగన్ కి ఉంటుంది. మరి ఇంత కట్టుదిట్టంగా ఉన్న ఒక మాజీ సీఎం కాన్వాయ్ కి అడ్డుగా దస్తగిరి తన స్కార్పియో పెట్టడం అంటే దీని మీదనే చర్చ సాగుతోంది. జగన్ హెలిపాడ్ నుంచి కాన్వాయ్ ద్వారా భాకరాపురంలోని తన నివాసానికి వెళ్తుండగా ఆ దారి మధ్యలో దస్తగిరి స్కార్పియో అడ్డంగా నిలిపి ఉంచారు.

తీవ్ర ఉద్రిక్తతగా :

ఇక జగన్ కాన్వాయ్ కొంత సేపు దస్తగిరి స్కార్పియో కారణంగా ఆగిపోయింది. దీంతో పులివెందులలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఒక్కసారిగా ఆగ్రహించిన వైసీపీ అభిమానులు అంతా దస్తగిరి వాహానాన్ని చుట్టుముట్టారు. ఆ సమయానికి పోలీసులు వచ్చి దస్తగిరిని అక్కడ నుంచి పంపించివేశారు. అనంతరం జగన్ కాన్వాయ్ సాఫీగా ఆయన నివాసానికి చేరుకుంది.

ఇక దస్తగిరి జగన్ కాన్వాయ్ ఆగిన వెంటనే తన స్కార్పియో వాహనం నుంచి దిగి జగన్‌ను ఉద్దేశించి గట్టిగా కేకలు వేసినట్లుగా చెబుతున్నారు. అంతే కాదు ఆయన అక్కడ ఉన్న వైసీపీ నాయకులతో కూడా వాగ్వివాదానికి దిగాడని అంటున్నారు. ఒక్కసారిగా స్కార్పియోతో వచ్చి అడ్డం పడిన దస్తగిరి ఘటన

దారి తీసింది. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది పోలీసులు వెంటనే చొరవ తీసుకుని దస్తగిరిని అడ్డుకుని పక్కకు లాగేశారు. అసలే స్థానిక ఎన్నికలతో వేడెక్కిన పులివెందులలో ఈ ఘటన మరింత కాక పుట్టించింది. ఏకంగా పులివెందుల నడిరోడ్డుపై కాసేపు తీవ్ర గందరగోళం ఉద్రిక్త వాతావరణం దస్తగిరి స్కార్పియోతో సృష్టించాడు. అయితే ఆయన్ని కొందరు ఉసిగొల్పి ఇలా పంపించారు అని వైసీపీ నేతలు అంటున్నారు. జెడ్ ప్లస్ భద్రతతో ఉన్న జగన్ కాన్వాయ్ కి అడ్డం పడడం అన్నది మామూలు విషయం కాదని ఇది భద్రతా లోపం దీని మీద తాము ఫిర్యాదు చేస్తామని వైసీపీ నేతలు అంటున్నారు.

మమతతో దీప్కే భేటీ....
తెలుగు నాట కూడా సీజేపీ ?



సీజేపీ వ్యవస్థాపక అధ్యక్షుడు అభిజిత్ దీప్కే తన వ్యూహాన్ని మార్చారు. సీజేపీ అంటే యువ సమూహంగా ఉంటూ వస్తున్న నేపథ్యంలో రాజకీయ నేతలను కూడా కలసి మరింత మద్దతుని కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన తొలుత కలిసింది పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీని. ఆమెతో దీప్కే సమావేశం అయి వర్తమాన రాజకీయాల గురించి చర్చించారు. యువత చేపట్టిన ఉద్యమాలకు మమత మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు చెప్పామని ఆయన అంటున్నారు. ఓట్ల చోరీ మీద విపక్షాలు తలపెట్టిన ర్యాలీకి ఆయనా సంఘీభావం ప్రకటించారు. అలాగే ఓట్ల చోరీ అంశం మీద సీజేపీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని కూడా స్పష్టం చేశారు.

అందరినీ కలుస్తారా :

ఇదిలా ఉంటే సీజేపీ ఇటీవల చేపట్టిన ఆందోళనలకు ఇండియా కూటమి పార్టీలతో పాటు దేశంలో తటస్థ పార్టీలు కూడా మద్దతు ఇచ్చాయి. ఈ క్రమంలో దీప్కే మొదట మమతను కలిసారు. మిగిలిన వారిని కూడా ఆయన కలుస్తారా అన్న చర్చ ఇపుడు సాగుతోంది. తెలుగు నాట చూస్తే తెలంగాణా నుంచి బీఆర్ఎస్ అలాగే ఏపీ నుంచి వైసీపీ కూడా సీజేపీకి మద్దతుగా నిలిచాయి. అంతే కాదు, సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాలను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన సమయంలోనూ ఆ పార్టీలు ట్వీట్లు చేసి అండగా నిలిచాయి. దానికి ప్రతిస్పందనగా దీప్కే కూడా ట్వీట్ చేసి మరీ థాంక్స్ చెప్పారు. ఇపుడు ఆయన వరసబెట్టి తమకు మద్దతు ఇస్తున్న రాజకీయ పార్టీల అధినేతలను కలుస్తున్నారు. ఈ క్రమంలో ఆయన తెలుగు రాష్ట్రాలలో పార్టీల అధినేతలను కూడా కలుస్తారా అన్న చర్చ అయితే సాగుతోంది.

జగన్ నోట కాక్రోచ్ :

ఇటీవల కాలంలో అంటే గత నాలుగైదు నెలలుగా జగన్ నోట కాక్రోచ్ అన్న మాట పదే పదే వినిపిస్తోంది. జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ పార్టీ ఉద్యమం చేపట్టిన దగ్గర నుంచి ఆయన కాక్రోచ్ అని గట్టిగానే చెబుతూ వస్తున్నారు. ఇక సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాలను పోలీసులు అరెస్టు చేసినపుడు కూడా ట్వీట్ చేస్తూ ఇది అన్యాయం అని కూడా చెప్పారు. మరి అభిజిత్ దీప్కే కనుక రానున్న రోజులలో కలిసే నేతలలో జగన్ కూడా ఉన్నారా అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు. ఇప్పటికే జగన్ పాలకుల తీరు మీద ఆగ్రహంతోనే కాక్రోచులు పుట్టుకుని వస్తాయని విమర్శిస్తున్నారు. తాజాగా పులివెందులలో మునిసిపల్ ఎన్నికల సందర్భంగా కూడా ఆయన ఇదే మాట అన్నారు. మరి కాక్రోచ్ అంటూ చెబుతున్న జగన్ ని సీజేపీ నేతలు కలిస్తే రాజకీయాల్లో అది సంచలనమే అవుతుందని అంటున్నారు.

తటస్థంగానే :

అయితే రాజకీయ పార్టీల నేతలను కలసినా తమ పంథా స్వతంత్ర్యంగా తటస్థంగా ఉంటుందని అభిజిత్ దీప్కే చెబుతున్నారు. కానీ సీజేపీ చేపట్టే ఉద్యమాలకు విపక్ష రాజకీయ పార్టీలు అలాగే ఆ పార్టీలకు సీజేపీ మద్దతు కొనసాగుతుందని తెలుస్తోంది. మరో వైపు చూస్తే జెన్ జీ యూత్ సపోర్ట్ కోసం సీజేపీకి విపక్షాలు మద్దతు ఇస్తున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో సీజేపీ నాయకుడు దీప్కే కలిసే నేతలను బట్టి సీజేపీతో వారికి ఉన్న బంధం మరింతగా పెరిగే అవకాశం ఉంటుందని అంటున్నారు.

రాప్తాడుకు 20 మంది కౌన్సిలర్లు.. విద్యార్థుల్లో స్థైర్యం నింపిన మంత్రి నారా లోకేష్






అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన క్రూరమైన దాడి ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ప్రశాంత వాతావరణంలో చదువుకోవాల్సిన తరగతి గదిలోనే ఈ ఘటన జరగడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. అయితే ఈ విషాద సమయంలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించి ప్రభుత్వం తరపున తీసుకున్న చర్యలు, అందించిన సహాయంపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి.గాయపడిన విద్యార్థిని ప్రాణాలను కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా ప్రభుత్వం భావించింది. అనంతపురంలో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం.. బాధితురాలికి అత్యున్నత స్థాయి వైద్యం అందించేందుకు బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. సమయం వృధా కాకుండా ఉండేందుకు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి -గ్రీన్ కారిడార్- ఏర్పాటు చేయించి ఆసుపత్రికి త్వరగా చేర్చేలా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం వైద్య బృందం ఆర్థోపెడిక్, ప్లాస్టిక్ సర్జరీలు పూర్తి చేసి చిన్నారి ఆరోగ్యాన్ని నిలకడగా ఉంచడంలో విజయం సాధించింది.కేవలం వైద్య సహాయానికే పరిమితం కాకుండా.. తోటి విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై మంత్రి నారా లోకేష్ చూపిన ప్రత్యేక శ్రద్ధ అందరి దృష్టినీ ఆకర్షించింది. తమ కళ్లముందే జరిగిన ఘోరాన్ని చూసి భయపడిపోయిన పదో తరగతి విద్యార్థులతో పాటు 8, 9, 10 తరగతుల బాలికల ఇళ్లకు 20 మంది ప్రత్యేక కౌన్సెలర్ల బృందాన్ని పంపించారు. ప్రతి విద్యార్థి నివాసానికి వెళ్లి వారిలో ఆందోళనను తగ్గించి.. ఆత్మస్థైర్యం నింపేందుకు మానసిక నిపుణులు కృషి చేస్తున్నారు.

కళ్లముందు జరిగిన హింసాత్మక ఘటనతో భవిష్యత్తులో పిల్లలు బడికి రావడానికి భయపడకుండా ఉండాలనే దూరదృష్టితో ఈ ముందస్తు ఏర్పాట్లు చేశారు. --ఏ ఒక్క చిన్నారి కూడా భయంతో చదువుకు దూరం కాకూడదు-- అనే ఆలోచనతో లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా గొప్ప ప్రయత్నమని సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు, విద్యావేత్తలు కొనియాడుతున్నారు. చిన్నారి కోలుకోవడానికి అందిస్తున్న అండతో పాటు.. తోటి పిల్లలకు కౌన్సెలింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించడం గొప్ప విషయం.మరోవైపు నేరానికి ఒడిగట్టిన నిందితుడిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేయడంతో పాటు కఠిన శిక్ష పడేలా చర్యలు వేగవంతం చేశారు. సంక్షోభ సమయంలో బాధితురాలి ప్రాణాలు కాపాడటం నుంచి ఇతర విద్యార్థుల మానసిక భద్రత వరకు ప్రతి అంశాన్నీ పర్యవేక్షించిన లోకేష్ పనితీరు ప్రశంసనీయం. ఈ ఘటన అనంతరం పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలను పెంచడంపై చర్చ ప్రారంభమైంది. అపరిచితులు పాఠశాలల్లోకి ప్రవేశించకుండా కఠినమైన నిబంధనలు అమలు చేయాలని.. పాఠశాలల వద్ద రక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని నెటిజన్లు సూచిస్తున్నారు.

పెన్ పవర్

వైభవ్ లేకపోతే టీమిండియా ఓపెనింగ్ పరిస్థితి ఇదేనా?..

మళ్లీ చేతులెత్తేసిన అభిషేక్, సంజు!



హైదరాబాద్ పెన్ పవర్: హమిల్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న నిర్ణయాత్మక ఐదో టీ20 మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్లు తీవ్రంగా నిరాశపరిచారు. కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ టాస్ గెలిచి ఫీల్డింగ్ తీసుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ (1), సంజు శాంసన్ (10 బంతుల్లో 10 రన్స్) ఆదిలోనే పెవిలియన్‌కు చేరి జట్టును మరోసారి కష్టాల్లోకి నెట్టేశారు.

వరుసగా విఫలమవుతున్న ఓపెనర్లు:

ఆక్లాండ్ వేదికగా జరిగిన నాలుగో మ్యాచ్‌లో 260 పరుగుల భారీ లక్ష్య ఛేదనలోనూ అభిషేక్ (27), సంజు (4) తక్కువ స్కోర్లకే వెనుదిరిగిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో భారత్ ఏకంగా 87 పరుగుల తేడాతో ఘోర ఓటమిని చవిచూసింది. ✓ (నవంబర్ 1, ఆదివారం) హమిల్టన్‌లోనూ పవర్‌ప్లేలోనే ఓపెనర్లు విఫలమవడంతో మిడిలార్డర్‌పై తీవ్రమైన ఒత్తిడి పడింది.

వైభవ్ సూర్యవంశీని ఎందుకు పక్కనబెట్టారు?:

ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజు శాంసన్ వరుసగా వైఫల్యాలు చెందడం మరోసారి 15 ఏళ్ల వయసున్న యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అంశాన్ని తెరపైకి తెచ్చాయి. ఇషాన్ కిషన్ గాయం కారణంగా దూరమైనప్పుడు 2, 3 టీ20లలో ఆడిన ఈ టీనేజ్ సెన్సేషన్.. అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. మూడో మ్యాచ్‌లో అభిషేక్‌తో కలిసి రికార్డు భాగస్వామ్యం నెలకొల్పి 45 పరుగులు చేశాడు. అయినప్పటికీ, ఇషాన్ కిషన్ జట్టులోకి రాగానే వైభవ్‌ను మళ్లీ బెంచ్‌కే పరిమితం చేయడంపై విమర్శలు వస్తున్నాయి.

భారత్ బౌలర్లపై విరుచుకుపడ్డ కివీస్.. 3-2తో సిరీస్ ముగింపు

ఐదో టీ20లో భారత్‌పై కివీస్ ఘన విజయం

ఏడు వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గెలుపు

భారత్ స్కోరు 191/8

ఇషాన్ కిషన్ 61 పరుగులు, శ్రేయస్ అయ్యర్ అర్ధశతకం

రెండు ఓవర్లు మిగిలుండగానే విజయాన్ని అందుకున్న కివీస్

సీఫర్ట్ 93, ఫిలిప్స్ 65 నాటౌట్



ఐదో టీ20లోనూ భారత జట్టుకు నిరాశే ఎదురైంది. సొంతగడ్డపై న్యూజిలాండ్ అద్భుతంగా ఆడి భారత్‌పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. లక్ష్యాన్ని న్యూజిలాండ్ 18 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తొలి మూడు మ్యాచ్ ల్లో వరుస విజయాలతో భారత్ ఇప్పటికే సిరీస్‌ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, చివరి రెండు మ్యాచ్ ల్లోనూ న్యూజిలాండ్ నెగ్గడంతో, ఈ ఐదు మ్యాచ్ ల సిరీస్ లో భారత్ ఆధిక్యం 3-2కి తగ్గింది.

నేటి మ్యాచ్ విషయానికొస్తే.. భారత్ ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్ (61; 32 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లు), శ్రేయస్ అయ్యర్ (50; 23 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపు అర్ధశతకాలతో ఆకట్టుకున్నారు. నమన్ ధీర్ 33, నితీశ్ కుమార్ రెడ్డి 22 పరుగులు చేశారు. అయితే మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోయారు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆడమ్ మిల్నే 19 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. నాథన్ స్మిత్, బ్లెయిర్ టిక్నర్ రెండేసి వికెట్లు తీశారు.

192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్‌కు టిమ్ సీఫర్ట్ (93; 50 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లు), గ్లెన్ ఫిలిప్స్ (65 నాటౌట్; 38 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లు) అద్భుత విజయాన్ని అందించారు. డారిల్ మిచెల్ 29 పరుగులతో రాణించాడు. సీఫర్ట్-మిచెల్ జోడీ రెండో వికెట్‌కు 73 పరుగులు జోడించగా, సీఫర్ట్-ఫిలిప్స్ జంట మూడో వికెట్‌కు 86 పరుగులు చేసింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, నితీశ్ కుమార్ రెడ్డి ఒక్కో వికెట్ తీశారు. సీఫర్ట్-ఫిలిప్స్ ధాటికి భారత బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. మరో రెండు ఓవర్లు మిగిలుండగానే కివీస్ లక్ష్యాన్ని అందుకుంది.

ఇషాన్ కిషన్ అరుదైన ఘనత.. సూర్యకుమార్ రికార్డు తెరమరుగు!



టీమిండియా యువ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఒక క్యాలెండర్ ఏడాదిలో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. న్యూజిలాండ్‌తో ఆదివారం జరిగిన ఐదో టీ20లో ఈ ఘనత అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 32 బంతుల్లో 61 పరుగులు చేసి జట్టు స్కోరు పెరగడంలో కీలక పాత్ర పోషించాడు.

సూర్యకుమార్ రికార్డు బద్దలు

2022లో టీమిండియా మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 31 ఇన్నింగ్స్‌ల్లో 1,164 పరుగులు చేశాడు. ఇప్పటివరకు ఇదే భారత రికార్డుగా ఉంది. ఇషాన్ ఈ ఏడాది 37 ఇన్నింగ్స్‌ల్లో 1,220 పరుగులు చేసి ఆ రికార్డును అధిగమించాడు. ఐదో టీ20కి ముందు అతడి ఖాతాలో 1,159 పరుగులు ఉన్నాయి. సూర్య రికార్డును అధిగమించడానికి మరో ఆరు పరుగులు అవసరం కాగా.. ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఆ మైలురాయిని చేరుకున్నాడు.

ప్రపంచ జాబితాలో నాలుగో స్థానం

ఒక క్యాలెండర్ ఏడాదిలో టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఇషాన్ ప్రస్తుతం నాలుగో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రియా ఆటగాడు కరణ్‌బీర్ సింగ్ 1,488 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్ 1,326 పరుగులతో రెండో స్థానంలో, బహ్రెయిన్ ఆటగాడు ఫయాజ్ అహ్మద్ 1,251 పరుగులతో మూడో స్థానంలో ఉన్నారు. టెస్టు హోదా కలిగిన దేశాల ఆటగాళ్లలో ఇషాన్ రెండో స్థానంలో నిలిచాడు.

2 వేల పరుగుల మైలురాయి

ఇదే మ్యాచ్‌లో ఇషాన్ అంతర్జాతీయ టీ20ల్లో 2 వేల పరుగుల మైలురాయిని కూడా అందుకున్నాడు. బంతుల పరంగా ఈ ఘనత సాధించిన మూడో వేగవంతమైన భారత ఆటగాడిగా నిలిచాడు. ఇషాన్ 1,345 బంతుల్లో ఈ పరుగులు పూర్తి చేశాడు. అభిషేక్ శర్మ 1,024 బంతుల్లో, సూర్యకుమార్ యాదవ్ 1,164 బంతుల్లో ఈ మైలురాయిని చేరుకున్నారు.

గాయాన్ని అధిగమించి మెరుపులు

ఈ సిరీస్‌లో ఇషాన్‌కు ఆరంభం ఆశించిన స్థాయిలో లేదు. ఆడిన తొలి మ్యాచ్‌లో ఒక పరుగు, నాలుగో టీ20లో సున్నాకే వెనుదిరిగాడు. కుడి తొడ కండరాల గాయంతో మధ్యలో రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే చివరి మ్యాచ్‌లో అర్ధశతకంతో మెరిసి రెండు కీలక రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు.

అంతర్జాతీయ వేడుకల్లో ఇండియన్ హారర్ మేజిక్!

ప్రపంచవ్యాప్తంగా హలోవీన్ వేడుకల జోరు మొదలైన నేపథ్యంలో థ్రిల్ పంచే భయానక చిత్రాలను ఇష్టపడే సినీ ప్రియుల కోసం కొన్ని ప్రత్యేకమైన సినిమాలు క్యూ కట్టాయి. సాధారణంగా హలోవీన్ అనగానే విదేశీ దెయ్యాల కథలు గుర్తుకు వస్తాయి. కానీ ఈసారి భారతీయ క్లాసిక్స్ నుంచి హాలీవుడ్ భయానక చిత్రాల వరకు అన్నీ కలిపి పర్ఫెక్ట్ వాచ్‌లిస్ట్ సిద్ధమైంది. భయంతో వెన్నులో వణుకు పుట్టించే అగ్రశ్రేణి చిత్రాల విశేషాలు ఏంటో చూద్దాం.





ఈ జాబితాలో ముందుగా చెప్పుకోవాల్సింది తెలుగు, హిందీ ప్రేక్షకులను ఆకట్టుకున్న -తుంబాడ్-. దురాశ నేపథ్యంలో సాగే పీరియాడిక్ హారర్ డ్రామా ప్రేక్షకులను ఓ సరికొత్త భయానక ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. అలాగే రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన -భూత్-చిత్రం గురించి చెప్పాల్సిన పని లేదు. అజయ్ దేవగన్, ఊర్మిళ జంటగా నటించిన ఈ సైకలాజికల్ హారర్ సినిమా విడుదలైన రోజుల్లో సంచలనం సృష్టించింది.కామెడీతో పాటు భయన్ని పంచే ప్రియదర్శన్ చిత్రం -బూల్ బులయ్యా- ఎప్పటికీ ఎవ్వర్ గ్రీనే. అక్షయ్ కుమార్, విద్యాబాలన్ అద్భుత నటనతో చిత్రం క్లైమాక్స్ ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేస్తుంది. అలాగే బిపాసా బసు నటించిన -రాజ్- బాలీవుడ్‌లో హారర్ జోనర్‌కు సరికొత్త ఊపు తెచ్చింది. ఊటీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ ప్రేమకథాత్మక భయానక చిత్రం నాటి యువతను విపరీతంగా ఆకట్టుకుంది. వీటితో పాటు టెలివిజన్ వేదికగా భయపెట్టే డిఫరెంట్ కాన్సెప్ట్ చిత్రం -13దీ- కూడా ఈ జాబితాలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. మాధవన్ హీరోగా నటించిన ఈ చిత్రంలో టీవీలో వచ్చే సీరియల్ నిజ జీవితంలో జరగడం అనే యూనిక్ పాయింట్ ప్రేక్షకులను కట్టపడేస్తుంది.హాలీవుడ్ నుంచి -ది కంజురింగ్- , -హెరిడిటరీ- వంటి సినిమాలు నిజమైన దెయ్యాల అన్వేషణ, ప్రయోగాల ఆధారంగా భయానక అనుభూతిని ఇస్తాయి. ఇటీవలి కాలంలో వచ్చిన అజయ్ దేవగన్ -శైతాన్-, మమ్ముట్టి నటించిన బ్లాక్ అండ్ వైట్ పీరియడ్ హారర్ డ్రామా -భ్రమయుగం- సినిమాలు కూడా ఈ జాబితాలో చేరి ప్రేక్షకులను అబ్బురపరుస్తున్నాయి. మూఢనమ్మకాలు, చేతబడులు, పురాణాల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రాలు హలోవీన్ రాత్రిని మరింత ఉత్కంఠభరితంగా మారుస్తున్నాయి. విదేశీ చిత్రాలకే పరిమితం కాకుండా మన దేశీయ సంస్కృతి, పురాణాలు .. అతీంద్రియ శక్తుల ఆధారంగా తెరకెక్కిన అద్భుతమైన 10 హారర్ సినిమాలను హలోవీన్ రాత్రిలో వీక్షించడం ద్వారా సరికొత్త థ్రిల్‌ను ఆస్వాదించవచ్చు. ప్రేమికులకు ఈ చిత్రాలు మంచి అనుభూతిని ఇస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965